RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
PRESS
రెండు తెలుగు రాష్ట్రాల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
అనుభవం ఉన్న వారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫోటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కాలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తగల వారు వెంటనే సంప్రదించండి
మిగితా వివరాల కోసం
9391832673

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :198 | శనివారం నవంబర్ 14, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5



భారత్ సమిట్‌ను విపక్షాలు గుడ్డిగా వ్యతిరేకిస్తున్నాయి



- తెలంగాణ ప్రత్యేకతలను ప్రపంచానికి చాటడమే లక్ష్యం.
- గ్లోబల్ సమిట్‌కు ముందే భారత్ సమిట్ నిర్వహణ.
- బెంగళూరు, చెన్నై, దిల్లీలో సన్నాహక కార్యక్రమాలు.
- ముంబయి, అహ్మదాబాద్‌లోనూ త్వరలో సమావేశాలు.

2లో

హైదరాబాద్: భారత్ సమిట్‌ను విపక్షాలు గుడ్డిగా వ్యతిరేకిస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణ ప్రత్యేకతలు, అనుకూలతలను ప్రపంచానికి చాటేందుకే భారత్ సమిట్ చేపట్టాం. గ్లోబల్ సమిట్ కంటే ముందు దీన్ని నిర్వహిస్తున్నాం. బెంగళూరు, చెన్నై, దిల్లీలో సన్నాహక కార్యక్రమం నిర్వహించాం. త్వరలో ముంబయి, అహ్మదాబాద్‌లోనూ సన్నాహక కార్యక్రమాలు నిర్వహిస్తాం. కొందరు ప్రతినిధులను చివరి నిమిషంలో కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంది. దీంతో వారు ఎయిర్‌పోర్టుకు వచ్చాక కూడా వెనక్కి వెళ్లాల్సి వచ్చింది. భారత్ సమిట్‌పై కిషన్‌రెడ్డి, రామచందర్‌రావు, కేసీఆర్‌కు ఎందుకు కోపమో అర్థం కావట్లేదు.

భారత్ చొరవతోనే ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాచుర్యం: మోదీ



- ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాచుర్యానికి భారత్ కృషి.
- అంతర్జాతీయంగా యోగా దినోత్సవం నిర్వహణ.
- విదేశీ పర్యటనల్లో యోగాపై ప్రస్తావిస్తున్న ప్రజలు.
- భారత్‌ను అర్థం చేసుకోవడానికి యోగా ఓ మార్గం.

భారత్ చొరవతోనే నేడు ప్రపంచవ్యాప్తంగా యోగా పాపులర్ అయిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం బెంగళూరులోని స్వామి వివేకానందా యోగా అనుసంధాన్ సంస్థాన్ స్వర్ణోత్సవాల సందర్భంగా ప్రశాంతి కుటీరంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ దేశాల్లో పర్యటించే సమయాల్లో చాలా మంది తన వద్ద యోగా ప్రస్తావన తీసుకొచ్చినట్లు వెల్లడించారు. చాలా రాజకుటుంబాలు యోగా కోసం కృషి చేశాయని కొనియాడారు. భారత్‌ను అర్థం చేసుకోవడానికి ఇది ఒక మార్గమని పేర్కొన్నారు. ఈ నగరంలో తనకు అద్భుతమైన యోగాను ఆస్వాదించే అవకాశం లభించిందని కొనియాడారు.

2లో

రాప్తాడు నిందితుడికి తీవ్ర అస్వస్థత.. కర్నూలు ఆసుపత్రికి తరలింపు



2లో

జిల్లాలోని రాప్తాడు ఉన్నత పాఠశాలలో విద్యార్థినిపై ఎలక్ట్రిక్ రంపంతో దాడికి పాల్పడిన నిందితుడు హేమంత్ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు.

కూకట్‌పల్లిలో ట్రక్ పార్క్ భూముల వేలాన్ని అడ్డుకుంటాం: హరీశ్‌రావు



2లో

- కూకట్‌పల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా.
- ఈ నెల 27న భూముల వేలానికి ప్రభుత్వ సన్నాహాలు.
- వేలం నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్.
- ధర్నాలో పాల్గొన్న హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.
- రాష్ట్రంలో భూములు అమ్మడమే రేవంత్ ప్రభుత్వ పని అంటూ విమర్శ.

కాప్రా, అమీన్‌పూర్ భూముల

సమర్థ నాయకత్వంతో అద్భుతాలు సృష్టించవచ్చు: సీఎం చంద్రబాబు

- ఆర్థిక సంస్కరణలతో సాంకేతిక రంగంలో కొత్త ఆవిష్కరణలు.
- 1990 తర్వాత ప్రపంచంలో అనేక మార్పులు వచ్చాయి.
- ఐటీని ప్రోత్సహించడంతో కొత్త గుర్తింపు వచ్చింది.
- ప్రపంచంలోని ప్రతి దేశంలోనూ తెలుగువారు.
- ఐటీ సంస్థలకు భారతీయులే నాయకత్వం వహిస్తున్నారు.



విశాఖపట్నం: ఆర్థిక సంస్కరణలతో సాంకేతికతలో కొత్త ఆవిష్కరణలు వచ్చాయని సీఎం చంద్రబాబు అన్నారు. 1990 తర్వాత మరో ప్రపంచాన్ని చూశామని ఆయన చెప్పారు. విశాఖ వేదికగా జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా జర్నలిస్ట్ పాల్కి శర్మతో జరిగిన ఇంటర్వ్యూలో సీఎం మాట్లాడారు.

2లో

అండర్ -19 క్రికెట్ జట్టుకు ఎంపికైన యువతి ఆత్మహత్య



2లో

వికారాబాద్‌లో ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడింది.

మంత్రి లోకేశ్ సమక్షంలో 24 కంపెనీలతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం



విశాఖపట్నం: విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో రెండోరోజు కూడా వివిధ రంగాల పారిశ్రామికవేత్తలతో మంత్రి నారా లోకేశ్ (ముఖ్యమంత్రి చంద్రబాబు) సమావేశమై పెట్టుబడుల ప్రతిపాదనలపై చర్చించారు.

2లో

హైదరాబాద్‌లో ఆటో కార్మికులకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లు



2లో

టీజీఎస్ ఆర్టీసీ..

మహిళా ప్రయాణికులకు మరో ఆఫర్



హైదరాబాద్: పల్లెవెలుగు, ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) తాజాగా మరో ఆఫర్ ప్రకటించింది.

2లో

ఏపీ అభివృద్ధిలో పోర్టులదే ప్రముఖ పాత్ర



2లో

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
RNI NO. TELTEL/2014/61071
శనివారం నవంబర్ 14, 2026

సంపాదకీయం

భారతీయ అస్తిత్వం.. 'బయటి మనిషి'

బహుశా, సమకాలీన భారత రాజకీయాలలో సోనియాగాంధీ వలే అవమానాలకు గురైన వ్యక్తి మరొకరు లేరేమో?! 1998లో ప్రజా జీవితంలోకి ప్రవేశించింది మొదలు, ఆమె నిరంతరం తీవ్ర విమర్శలకు గురయ్యారు. సోనియా రాజకీయాలపై కాకుండా, తన మూలాలకు వ్యతిరేకంగా ఆ విమర్శలు వెల్లువెత్తాయి. సోనియా జన్మతః ఇటలీ జాతీయురాలు. విమర్శకులు ఈ యాదృచ్ఛిక విషయాన్నే ఆమెకు పదేపదే గుర్తు చేశారు. ఒక విదేశీయురాలు భారతీయ అస్తిత్వానికి అనర్హురాలు అయినట్టుగా ఆమెను కించపరిచారు.

ఈ కారణంగానే సోనియా తన ఆత్మకథాత్మక జ్ఞాపకాల సంపుటికి 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' అని పేరుపెట్టారు. అదొక అసాధారణ జీవితగాథ. ఇటలీలోని ఒక చిన్న పట్టణంలో పుట్టి పెరిగిన ఒక యువతి అంతిమంగా భారత జాతీయ కాంగ్రెస్‌కు అధినేత్రి కావడం అద్భుతం కాదూ? కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆమె ఒక దశాబ్దకాలం పాటు నిస్సందేహంగా అత్యంత ప్రభావశీల రాజకీయ నాయకురాలిగా వెలుగొందారు. ఇటలీ జాతీయురాలు నుంచి భారతీయ పౌరురాలిగా సోనియా ప్రస్థానం ఊహకు అందని ఒక వింత జీవనయాత్ర.

సోనియా 'బిలాంగింగ్'లోని కొన్ని కథలు ఇంతకుముందు విన్నవే. కేంబ్రిడ్జ్‌లోని ఒక గ్రీక్ రెస్టారెంట్‌లో రాజీవ్‌గాంధీ ఆమెకు పరిచయమయ్యారు. తొలిచూపులోనే ఇరువురి మధ్య ప్రేమ అంకురించింది. ఒక హిందీ సినిమా ప్రేమకథకు కావల్సిన అంశాలు అన్నీ ఆ ప్రేమోదయంలో ఉన్నాయి. ఈ కలయిక తమను ఎక్కడికి తీసుకువెళుతుందో ఆ యువ భారతీయ విద్యార్థిగానీ, ఇటాలియన్ అమ్మాయిగానీ ఊహించలేదు. ఇటలీలోని అర్బాసానో అనే చిన్న పట్టణం నుంచి అధికార ప్రభావాలకు నెలవైన లూట్యెన్స్ ఢిల్లీకి జరిగిన ప్రస్థానానికి సంబంధించిన సోనియా జ్ఞాపకాలు పాఠకులను సమ్ముగ్ధం చేస్తాయి. భారతీయ ఆహారం, దాని మసాలాలు, చీర కట్టుకోవడం, గృహ పనులలో పాల్గొనడం, భారతీయ పండుగల ఆచారాలు, ఆనందాలలో నిమగ్నమవడం మొదలైనవాటిని నేర్చుకోవడం ద్వారా సోనియా క్రమంగా భారత్‌ను తన సొంత దేశంగా చేసుకున్నారు. ఆమె తరచూ ఒంటరితనానికి గురయ్యేవారు. ఆత్మ సందేహాలు తలెత్తేవి. అయితే రాజీవ్‌తోను, ఆయన కుటుంబంతోను, వారి ద్వారా భారత్‌తో పెరిగిన ప్రగాఢ అనుబంధమూ ఆమె జీవితంలో వెలుగులను, ఎనలేని ఆనందానుభూతులను నింపింది.

1984లో అత్తగారు ఇందిర, 1991లో భర్త రాజీవ్ హత్యలు సోనియా జీవితాన్ని పూర్తిగా మార్చివేశాయి. రాజీవ్ హత్య అనంతరం ఇటలీకి తిరిగివచ్చేయమని సోనియాను ఆమె తోబుట్టువు కోరింది. లేనిపక్షంలో ఆ కుటుంబంలో తరువాత హత్యకు గురయ్యేది సోనియానే అని ఆమె సోదరి భయపడింది. ఇది నిర్హేతుకమైన భయం కాదు. అయినప్పటికీ భారత్‌లోనే ఉండిపోయేందుకు సోనియా నిర్ణయించుకున్నారు. ఆమె భావోద్వేగ అనుబంధాలు ఇంకెంత మాత్రం పుట్టిన దేశంతో కాకుండా తనకు, తన పిల్లలకు నివాసమయిన భారత భూమితో పెనవేసుకుపోయాయి. బహుశా సోనియా ఆత్మకథలో అంతర్లీనంగా సాగే ప్రధాన సారాంశం ఇదే కావచ్చు: ఒక ప్రాంతంతో ఉండే అనుబంధం కేవలం వారసత్వంగా మాత్రమే రావాల్సిన అవసరం లేదు. అది ప్రేమ, వియోగం, విధేయత, మనం తీసుకునే నిర్ణయాల ద్వారా కూడా ఏర్పడుతుంది.

వ్యక్తిగత ఆకాంక్షల వల్ల సోనియా రాజకీయాల్లోకి రాలేదు. నిజానికి రాజకీయవేత్తల పట్ల ఆమెకు సదభిప్రాయం కూడా లేదు. వారు కపటులు, డబ్బుకు అమ్ముడుపోయేవాళ్లని ఆమె అభిప్రాయపడేవారు. తమ తల్లి రాజకీయాల్లోకి వెళ్లడాన్ని ఆమె పిల్లలు రాహుల్, ప్రియాంక కూడా వ్యతిరేకించారు. ఒక విధ్యుక్తధర్మ భావనే ఆమెను రాజకీయాల్లో ప్రవేశించేందుకు పురిగొల్పింది. ప్రజా జీవితంలోకి ప్రవేశించేముందు ఆమె భగవద్గీతను చదివారు. రాజకీయాలు ఆమె గమ్యం కానేకావు. వాటిని ఒక బాధ్యతగా ఆమె భావించారు. ఈ దేశం పట్ల తనకొక కర్తవ్యం ఉన్నదని ఆమె విశ్వసించారు. ఆ కర్తవ్య పాలనకు ఆమె పూనుకున్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా, ఆ కర్తవ్య నిర్వహణకు ఆమె అంకితమయ్యారు. ఆ కారణంగానే ఆమె అంతిమంగా రాజకీయాల్లోకి ప్రవేశించారు.

సోనియా విమర్శకులు ఆమె కథనంతో ఏకీభవించకపోవచ్చు. వంశపారంపర్య రాజకీయాలు వ్యవస్థీకృతమయ్యేందుకు ఆమె దోహదం చేశారని వారు తప్పక వాదిస్తారు. ఆమె రాజకీయరంగ ప్రవేశం నెహ్రూ--గాంధీ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీతో విడదీయలేనిదిగా చేసిందని, నిజానికి ఇదే ఆమె లక్ష్యమని కూడా విమర్శకులు అంటున్నారు. సోనియాను సమర్థించేవారు ఈ వాదనను సహజంగానే వ్యతిరేకిస్తున్నారు. వ్యక్తిగత ఆకాంక్షతో కాకుండా తన కుటుంబం, కాంగ్రెస్ పార్టీ విషయంలో ఒక సమున్నత బాధ్యతను నిర్వర్తించేందుకే ఆమె రాజకీయాల్లోకి ప్రవేశించారని సోనియా మద్దతుదారులు వివరిస్తున్నారు. విమర్శకుల, మద్దతుదారుల అభిప్రాయాలు రెండూ నిశిత పరిశీలనకు అర్హమైనవే. ఒక ఆత్మకథ అనేది చరిత్ర తనను ఏ విధంగా గుర్తుంచుకోవాలో రచయిత స్వయంగా మలుచుకునే ఒక ప్రయత్నం కూడా అన్న విషయాన్ని మనం విస్మరించకూడదు.

అయితే సోనియాగాంధీ కథకు మరో కోణం ఉంది. అది అలక్ష్యం చేయలేనిది. కాంగ్రెస్ అధినేత్రిగా అనేక సంవత్సరాలు ఉన్నా, దేశ రాజకీయ వ్యవస్థలోని వివిధ శ్రేణులు ఆమెను పూర్తిగా అంగీకరించలేదు. సోనియా విదేశీ మూలాలు ఒక రాజకీయ ఆయుధమయ్యాయి. ఆమె నాయకత్వాన్ని ఎగతాళి చేశారు. ఈ దాడుల నుంచి ఆమె పిల్లలనూ మినహాయించలేదు. కాంగ్రెస్‌కు ఆమె నాయకత్వం వహించడాన్ని పదేపదే ప్రశ్నించారు. ఆమె ఎదుర్కొన్న ప్రతికూల పరిస్థితులు తేలికైనవి కావు. పితృస్వామ్య ధోరణుల రాజకీయ ప్రపంచంలో ఉన్న మహిళా నేత ఆమె, అందునా పుట్టుక రీత్యా విదేశీయురాలు. ప్రజా జీవితంలో ఆమె ఒంటరితనం బహిరంగంగా తరచూ కనిపిస్తుంది.

సోనియా రాజకీయ బలం ఏమిటి? ఆమె తన పరిమితులను అర్థం చేసుకున్నారు. ఇదే సోనియా రాజకీయ శక్తి అని నేను తరచూ భావిస్తుంటాను. ఆమె ఒక మంచి శ్రోత. ఎవరితో సంభాషించినా ఎదుటి వ్యక్తి చెప్పేది ఆమె శ్రద్ధగా వింటారు. తాను మితంగా మాట్లాడతారు. ఆ మాటామంతీలో తన ప్రాబల్యాన్ని ప్రదర్శించేందుకు ఆమె ఎంతమాత్రం ప్రయత్నించరు. ఇతరుల మాటలకు ఉన్న ప్రాధాన్యాన్ని ఆమె స్వతస్సిద్ధంగా గుర్తిస్తారు, అర్థం చేసుకుంటారు. విభిన్నమైన పార్టీలతో ఒక రాజకీయ కూటమి ఉనికిలోకి వచ్చేందుకు ఆమె తోడ్పడ్డారు. ఆ రాజకీయ సంకీర్ణం 2004 నుంచి పది సంవత్సరాల పాటు భారతదేశాన్ని పరిపాలించింది. రాజకీయ ఆచరణవాదాన్ని సూత్రబద్ధ నిబద్ధతతో సమన్వయ పరచవచ్చని ఆమె నిరూపించారు. మతతత్వ రాజకీయాలను ఆమె దృఢ నిశ్చయంతో వ్యతిరేకించారు. బీజేపీ--ఆరెస్సెస్ భారత్ భావన అనేది గాంధీ--నెహ్రూల సమ్మిళిత సమాజ దార్శనికతకు విరుద్ధమైనదని ఆమె విశ్వసించారు. హక్కుల ఆధారిత పరిపాలనా నమూనాను సోనియా సమర్థించారు. 2004లో ప్రధానమంత్రి పదవిని చేపట్టేందుకు వచ్చిన అవకాశాన్ని తిరస్కరించడం ఆమె రాజకీయ జీవితంలో ఒక ప్రధాన చరిత్రాత్మక నిర్ణయం. ప్రభావశీల పర్యవసానాలకు దోహదం చేసిన నిర్ణయమది. ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టకూడదనేది 'అంతర్వాణి' ప్రేరణతో అకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయం కాదని, అప్పటికి చాలా నెలల క్రితమే తాను ఆ నిర్ణయానికి వచ్చానని సోనియా వెల్లడించారు. తాను ప్రధానమంత్రి అయితే తన విదేశీ మూలాల గురించిన చర్చ మళ్లీ మరింత తీవ్ర భావోద్వేగాలతో ప్రారంభమవుతుందనే ఆలోచన కూడా ఆమె చరిత్రాత్మక నిర్ణయాన్ని ప్రభావితం చేసి ఉంటుందనేది ఒక కొట్టివేయలేని వాస్తవం.

దేశ రాజకీయాల్లో సోనియా నిర్వహించిన పాత్ర విమర్శలకు అతీతమైనదేమీ కాదు. తనకు వ్యతిరేకంగా దాఖలైన చార్జిషీట్ గురించి ఆమె తన ఆత్మకథలో చాలా జాగ్రత్తగా ప్రస్తావించారు. ఏవైనా వివాదాలను రెచ్చగొట్టాలని ఆరాటపడేవారికి సోనియా ఆత్మకథ రాజకీయ సున్నితత్వంలో చిక్కుకున్నట్లు అనిపించవచ్చు. సోనియాను గాంధీ--నెహ్రూల కుటుంబానికి పరిమితం చేయడం లేదా ఇటాలియన్ మూలాల పరంగా ఆమె ప్రాధాన్యాన్ని తగ్గించడం, 1970ల నుంచీ కాంగ్రెస్ వేసిన తప్పటడుగులు, చేసిన పొరపాట్ల పరంగా ఆమెను అంచనా వేయడం... ఒక విస్తృత చరిత్రను అర్థం చేసుకోకపోవడమే అవుతుంది. ఒక మహిళ తన జీవితకాలం అంతా ఆమోదం కోసం చేసిన అన్వేషణ గురించి సోనియా ఆత్మకథ 'బిలాంగింగ్' చెబుతుంది. ఇటలీలో పుట్టిన బయటి వ్యక్తిగా కాకుండా భారతదేశాన్ని తన సొంత ఇల్లుగా మార్చుకున్న భారతీయ కోడలిగా గుర్తింపు పొందాలని ఆమె కోరుకున్నారు. గుర్తింపు, జాతీయతకు సంబంధించిన ప్రశ్నలు రాజకీయంగా ఎంతో సున్నితంగా మారిన ప్రస్తుత కాలంలో ఒక వ్యక్తి ఎక్కడ జన్మించారనే దానిపైనే ఆత్మీయానుబంధం ఆధారపడి ఉండదని సోనియా జీవితకథ గుర్తుచేస్తుంది. మనం ఎక్కడ జీవించాలనుకుంటున్నాం, ఎవరిని ప్రేమిస్తున్నాం, దేని కోసం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నాం, ఎక్కడ మనకు సొంత ఇల్లు అనే భావన కలుగుతుందనే విషయాలపై కూడా ఆ ఆత్మీయానుబంధం ఆధారపడి ఉంటుంది. సోనియాగాంధీ ఇప్పటికీ ఎందుకు విశేష ప్రాముఖ్యతను కలిగి ఉన్నారు? ఆమె

టీజీఎస్ ఆర్టీసీ.. మహిళా ప్రయాణికులకు మరో ఆఫర్

మొదటిపేజీ తరువాయి

ఏసీ బస్సుల్లో రాయితీ కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. మంత్లీ పాస్ తీసుకున్న మహిళలు 15 రోజుల ఛార్జీతో ఏసీ బస్సుల్లో నెలరోజుల పాటు ప్రయాణించవచ్చని తెలిపింది. దీంతో పాటు బస్ పాస్ వినియోగదారులకు 9 రకాల రాయితీలను ప్రకటించింది. ఈ ఆఫర్లు రేపటి (శనివారం) నుంచి అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించింది.

ఏపీ అభివృద్ధిలో పోర్టులదే ప్రముఖ పాత్ర

మొదటిపేజీ తరువాయి

విశాఖ: దేశాభివృద్ధికి పోర్టులు చాలా ముఖ్యమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. విశాఖలో రెండో రోజు జరుగుతున్న సీఐఐ సదస్సు లో ఆయన మాట్లాడారు. "సుదీర్ఘ తీర ప్రాంతం, పోర్టులు ఉండటం ఏపీకి చాలా ఉపయోగం. రాష్ట్రంలోని అనేక పోర్టులను మరింత అభివృద్ధి చేస్తున్నాం. హైవేలు, గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లు.. ఏపీకి ఎంతో ఉపయోగంగా ఉన్న?్నయి. ఎగుమతులు, దిగుమతుల అభివృద్ధికి లాజిస్టిక్స్ ఖర్చు బాగా తగ్గాలి. బెంగళూరు-విజయవాడ కారిడార్‌తో 110 కిలోమీటర్ల దూరం తగ్గింది. రాయపూర్-విశాఖ కారిడార్ ప్రాజెక్టు 96 శాతం పూర్తయ్యింది. ఇది ఏపీ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు ఎంతో మేలు చేస్తుంది. దేశంలోనే అతిముఖ్య ప్రాజెక్టు రాయపూర్-విశాఖ కారిడార్.

విశాఖ-మచిలీపట్నం కారిడార్.. ఏపీ అభివృద్ధికి కీలకం. భవిష్యత్తులో ఏపీ అభివృద్ధిలో పోర్టులే ప్రముఖ పాత్ర వహిస్తాయి. వచ్చే జనవరి నాటికి బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్ వే పూర్తవుతుంది. బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వేతో తమిళనాడు, ఏపీ, కర్ణాటకకు లాభం. ఖరగ్‌పూర్-అమరావతి కారిడార్ వస్తే మరిన్ని ప్రయోజనాలు ఉన్నాయి. విశాఖ, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం పోర్టులకు మేలు కలుగుతుంది. ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలను కలిపేందుకు అనేక కారిడార్లు నిర్మాణంలో ఉన్నాయి. అమరావతి చుట్టూ 192 కిలోమీటర్ల రింగ్‌రోడ్డు వస్తోంది" అని అన్నారు.

కూకట్‌పల్లిలో ట్రక్ పార్క్ భూముల వేలాన్ని

అడ్డుకుంటాం: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నగరంలోని కూకట్‌పల్లిలో ట్రక్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ నెల 27న ట్రక్ పార్క్ భూముల వేలం నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఈ నిరసన చేపట్టాయి. వేలాన్ని విరమించుకోవాలని నేతలు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. ధర్నాలో మాజీ మంత్రి హరీశ్‌రావు , బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ట్రక్ పార్క్ స్థలాన్ని హరీశ్‌రావు, నేతలు పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. భూముల వేలాన్ని అడ్డుకుంటామని హరీశ్‌రావు వారికి భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. ప్రజలు ఏమైపోయినా భూములు అమ్మడమే తమ పని అన్నట్లుగా సీఎం రేవంత్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. "కాప్రా, అమీన్‌పూర్‌లో భూములు కూడా విక్రయిస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలన కాదు.. స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నారు. వెతికి వెతికి మరీ భూములు అమ్ముతున్నారు. రేవంత్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా.. అధికారంలోకి వచ్చాక మరోలా మాట్లాడుతున్నారు. భూముల వేలంలో ఎవరు పాల్గొన్నా ఊరుకునేది లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. భూ అనుమతులను రద్దు చేస్తాం" అని హరీశ్‌రావు అన్నారు.

తీన్మార్ మల్లన్న కాన్వాయ్‌ను ఢీకొట్టిన లారీ.. ఒకరి మృతి, పలువురికి గాయాలు

మొదటిపేజీ తరువాయి

తుంగతుర్తి (ఈటీవీ): ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాన్వాయ్‌లో వాహనం ప్రమాదానికి గురైంది. ఈ ఘటన యాదాద్రి జిల్లా మోత్కూరు మండలం అనాజిపురం వద్ద చోటుచేసుకుంది. మోత్కూరు నుంచి అనాజిపురం మీదుగా తిరుమలగిరి వైపు మల్లన్న పాదయాత్ర సాగుతున్న క్రమంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఆయన కాన్వాయ్‌లోని కారును బలంగా ఢీకొట్టడంతో.. ఆ కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న మరో కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎదురుగా వస్తున్న కారులోని ఒకరు మృతి చెందగా.. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని తిరుమలగిరికి చెందిన మేడబోయిన శ్రీనాథ్, ఆయన భార్య చందన, రెండేళ్ల కుమారుడితో పాటు డ్రైవర్ సురేశ్‌గా గుర్తించారు. క్షతగాత్రులను 108 వాహనంలో నార్కట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మేడబోయిన చందన (23) మృతి చెందగా.. భర్త శ్రీనాథ్ పరిస్థితి విషమంగా ఉంది. తీన్మార్ మల్లన్న కారులో ఉన్న ఇద్దరికి కూడా గాయాలైనట్లు తెలిసింది. ప్రమాద తీవ్రతకు మల్లన్న కారు పూర్తిగా ధ్వంసమైంది. ఆ సమయంలో ఆయన కారులో లేకపోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు.

అండర్ -19 క్రికెట్ జట్టుకు ఎంపికైన యువతి ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి

యాలాల: వికారాబాద్‌లో ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. యాలాల మండలానికి చెందిన ఆమె వికారాబాద్‌లో అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటూ చదువుకుంటోంది. క్రికెట్‌పై ఆసక్తితో ప్రత్యేక శిక్షణ కూడా తీసుకుంటోంది. ఇటీవలే బీసీసీఐ అండర్-19 జట్టుకు ఎంపికైనట్లు సమాచారం. ఇద్దరు యువకులు ఆమెను వేధించినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. నిందితులను అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వికారాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాప్తాడు నిందితుడికి తీవ్ర అస్వస్థత.. కర్నూలు ఆసుపత్రికి తరలింపు

మొదటిపేజీ తరువాయి

అనంతపురం: జిల్లాలోని రాప్తాడు ఉన్నత పాఠశాలలో విద్యార్థినిపై ఎలక్ట్రిక్ రంపంతో దాడికి పాల్పడిన నిందితుడు హేమంత్ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. హేమంత్‌కు పల్మనరీ ఎంబాలిజం (రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టే పరిస్థితి) సమస్య తలెత్తినట్లు వైద్యులు తెలిపారు. 3 రోజుల క్రితం శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో మంచంపై నుంచి కింద పడిపోయిన విషయం తెలిసిందే. గత 13 రోజులుగా హేమంత్ అనంతపురం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందగా.. ప్రస్తుతం కర్నూలుకు తరలించారు.

భారత్ చొరవతోనే ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాచుర్యం: మోదీ

మొదటిపేజీ తరువాయి

దేశాభివృద్ధికి డెడ్‌లైన్ 2047

"భారత్ చొరవతోనే ప్రపంచవ్యాప్తంగా యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారు. నేను ఏ దేశానికి వెళ్లినా.. అక్కడ లంచ్ లేదా డిన్నర్ సమయంలో చర్చలో ప్రజలు ఈ విషయాన్ని తీసుకొస్తారు" అని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో దీనికి సంబంధించి చాలా మంది గురువులు ఉన్నారని గుర్తు చేశారు. కన్నడ స్టార్ దివంగత రాజ్‌కుమార్ కూడా దీనిని సాధన చేసేవారన్నారు. ఈ సందర్భంగా ూ-హ్ూూూలో గోల్డెన్ జూబ్లీ బ్లాక్ భవనానికి, కేరళంలో సంస్థ సరికొత్త క్యాంపస్‌కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.

భారత్ సమిట్‌ను విపక్షాలు

ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నామని భాజపా నేతలు విమర్శిస్తున్నారు. వాతావరణ మార్పులు, మౌలికసౌకర్యాలు, పెట్టుబడులపై సమిట్‌లో చర్చిస్తున్నాం. తెలంగాణకు పెట్టుబడులు ఆహ్వానించడమే భారత్ సమిట్ లక్ష్యం. తెలంగాణ, హైదరాబాద్‌ను చూపించడం ద్వారా నమ్మకం కలిగించాలని ప్రయత్నిస్తున్నాం" అని సీఎం పేర్కొన్నారు.

సమర్థ నాయకత్వంతో అద్భుతాలు సృష్టించవచ్చు: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

తాను మొదటిసారి ఐటీని ప్రమోట్ చేసినట్లు చెప్పారు. ఐటీతో కొత్త గుర్తింపు వచ్చిందన్నారు. ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడ చూసినా భారతీయులే ఉన్నారన్నారు. ఐటీ ప్రొఫెషనల్స్‌లో ప్రతి దేశంలోనూ తెలుగువాళ్లు ఉంటారన్నారు. తెలుగువాళ్లు లేని దేశం లేదంటే అతిశయోక్తి కాదన్నారు. గతంలో రాజకీయ నాయకులతో మాట్లాడేందుకు మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఆసక్తి చూపలేదని చంద్రబాబు అన్నారు. తనతో సమావేశానికి ఆయన మొదట్లో చాలా ఇబ్బంది పడ్డారని.. వారాల ప్రయత్నం అనంతరం అంగీకరించారన్నారు. తొలుత 10 నిమిషాల సమయమిచ్చి.. 45 నిమిషాలు మాట్లాడారని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రానికి బిల్‌గేట్స్ అంగీకరించారని.. దీంతో గేమ్ ఛేంజర్‌గా మారిందన్నారు. "సమర్థ నాయకత్వం ఉంటే అద్భుతాలు సృష్టించవచ్చు. సాంకేతికతలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నడుచుకోవాలి. మన దేశంలో నైపుణ్యం కలిగిన యువత అధికంగా ఉండటం శుభసూచికం. చాలా ఐటీ సంస్థలకు భారత సంతతి వ్యక్తులే నాయకత్వం వహిస్తున్నారు" అని చంద్రబాబు అన్నారు.

మంత్రి లోకేశ్ సమక్షంలో 24 కంపెనీలతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం

మొదటిపేజీ తరువాయి

లోకేశ్ సమక్షంలో 24 కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో రూ.1,05,634 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. వీటి ద్వారా 75,055 ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయి. ఏరోస్పేస్, ఐటీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, సెమీకండక్టర్లు, హెల్త్‌కేర్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో ఆయా సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. పంచశీల్ రియాల్టీ రూ.37 వేల కోట్లతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్, ఏఎం ఏఐ ఫ్యాక్టరీ రూ.31,387 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నాయి. వారీ ఎనర్జీస్ రూ.10 వేల కోట్లు, క్లీన్‌మాక్స్ ఎన్విరో ఎనర్జీ రూ.8 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నాయి. స్మాక్స్ డిజిటెక్ సంస్థ రూ.5,770 కోట్లతో స్పోర్ట్స్ విలేజ్‌లు, స్పోర్ట్స్ క్లబ్‌లు ఏర్పాటు చేయనుంది. రక్షణ, విమానయాన, వైద్య రంగాల్లోనూ పలు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి.

రెండోరోజు ఒప్పందాల వివరాలు

1. ూూూూ ఇండస్ట్రీస్ - రూ.800 కోట్ల పెట్టుబడి - 2,000 ఉద్యోగాలు
2. బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్ - రూ.550 కోట్ల పెట్టుబడి - 565 ఉద్యోగాలు
3. ఐజీ డిఫెన్స్ - రూ.500 కోట్ల పెట్టుబడి - 1,000 ఉద్యోగాలు
4. ఆర్చియన్ గ్రూప్ - రూ.2,000 కోట్ల పెట్టుబడి - 1,200 ఉద్యోగాలు
5. కెయిన్స్ టెక్నాలజీ ఇండియా - రూ.3,145 కోట్ల పెట్టుబడి - 2,000 ఉద్యోగాలు
6. ఏఐఎల్ డిక్సాన్ టెక్నాలజీస్ - రూ.450 కోట్ల పెట్టుబడి - 7,000 ఉద్యోగాలు
7. పంచశీల్ రియాల్టీ (హైపర్ స్కేల్ డేటా సెంటర్) - రూ.37,000 కోట్ల పెట్టుబడి - 32,000 ఉద్యోగాలు
8. వారీ ఎనర్జీస్ - రూ.10,000 కోట్ల పెట్టుబడి - 1,000 ఉద్యోగాలు
9. క్లీన్‌మాక్స్ ఎన్విరో ఎనర్జీ సొల్యూషన్స్ - రూ.8,000 కోట్ల పెట్టుబడి - 50 ఉద్యోగాలు
10. ఈపాక్ డేటా సెంటర్ సొల్యూషన్స్ - రూ.570 కోట్ల పెట్టుబడి - 2,565 ఉద్యోగాలు
11. ఆఫీస్ స్పేస్ సొల్యూషన్స్ - రూ.10 కోట్ల పెట్టుబడి - 100 ఉద్యోగాలు
12. హెురిబా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ - వర్క్ ఫోర్స్ ట్రైనింగ్ ఎంఓయూ
13. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (ఖచీజూ) - క్లైమేట్ రెస్పాన్స్ అర్బన్ ప్లానింగ్, అమరావతి ఎంఓయూ
14. సముద్ర సూర్య ూూజ - రూ.100 కోట్ల పెట్టుబడి - 50 ఉద్యోగాలు
15. పీవీఎస్ రామ్మోహన్ హెల్త్ కేర్ - రూ.312 కోట్ల పెట్టుబడి - 1,500 ఉద్యోగాలు
16. సబ్ స్టేట్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇండియా - రూ.931 కోట్ల పెట్టుబడి - 4,000 ఉద్యోగాలు
17. ఇన్ఫినిటీ - రూ.250 కోట్ల పెట్టుబడి - 1,100 ఉద్యోగాలు
18. సైయింట్ ఙూవీ డ హిందుస్థాన్ షిప్ యార్డ్ - రూ.1,000 కోట్ల పెట్టుబడి
19. ఏఎం ఏఐ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ -- రూ. 31,387 కోట్ల పెట్టుబడి -- 1000 ఉద్యోగాలు
20. కిమ్స్ హాస్పిటల్స్ -- రూ.1,500 కోట్ల పెట్టుబడి -- 2000 ఉద్యోగాలు
21. యోధ హెల్త్ కేర్ డ హాస్పిటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1,359 కోట్ల పెట్టుబడి - 4,925 ఉద్యోగాలు
22. పవన్ హాన్స్ హెలీ పోర్ట్స్ అభివృద్ధికి ఎంఓయూ
23. స్మాక్స్ డిజిటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఏపీ స్పోర్ట్స్ విలేజ్) - రూ.4,270 కోట్ల పెట్టుబడి - 8,000 ఉద్యోగాలు
24. స్మాక్స్ డిజిటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఏపీ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ క్లబ్స్ డ ఎరినా) - రూ.1,500 కోట్ల పెట్టుబడి - 3,000 ఉద్యోగాలు

హైదరాబాద్‌లో ఆటో కార్మికులకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కోర్ అర్బన్ పరిధిలో ఆటో కార్మికులకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్ల టవర్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నాలుగు ప్రాంతాల్లో రూ.220 కోట్లతో ఆటోనగర్ కాలనీలు నిర్మించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బండ్లగూడ, గంధంగూడ, పేట్ బషీర్‌బాగ్, జల్ పల్లి లక్ష్మీగూడలో హౌసింగ్ బోర్డ్ ఆటోనగర్ కాలనీలను నిర్మించనుంది. ఒక్కో ప్రాంతంలో 500 చొప్పున 2వేల ఎల్ఐజీ ఫ్లాట్లను నిర్మిస్తారు. ఇప్పటికే క్యూర్ పరిధిలో అల్పాదాయ కుటుంబాలకు నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్ల పథకం విధివిధానాలు, అర్హతలు, కేటాయింపు విధానం ఆటోనగర్ కాలనీలకు వర్తిస్తుందని జీవోలో పేర్కొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 14, 2026

15రోజుల ఖర్చుతో నెలరోజుల ప్రయాణం : మహిళలకు భారీ డిస్కౌంట్

ప్రయాణికులకు టీజీఎస్ ఆర్టీసీ బంపర్ ఆఫర్
బస్ పాస్ వినియోగదారులకు 9 రకాల భారీ రాయితీలు.
మంత్లీ సీజన్ టికెట్స్ (ఎంఎస్‌టీ) పై వరాల జల్లు : ఆదివారం ఫ్రీ జర్నీ
లిబస్ పాస్ దూర పరిమితి ఎత్తివేత, రూ. 20తోనే అప్‌గ్రేడ్ : ప్రయాణం ఇక మరింత పొదుపు

హైదరాబాద్ నవంబర్ 13 జన తెలంగాణ





రోజువారీ బస్సు ప్రయాణాన్ని మరింత పొదుపుగా...సులభంగా మరియు సౌకర్యవంతంగా మార్చేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) ప్రయాణికులకు భారీ శుభవార్త అందించింది. సంస్థ తమ నెలవారీ సీజన్ టికెట్ (మీ) పథకం కింద 09 అదనపు సౌకర్యాలు మరియు ప్రత్యేక రాయితీలను ప్రకటించింది. ఈ సవరించిన నిబంధనలు శనివారం14 నవంబర్ 2026 నుండి రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి రానున్నాయి. విద్యార్థులు, ఉద్యోగులు నిత్య ప్రయాణికులకు ఈ నిర్ణయం ఆర్థికంగా ఎంతో ఊరటనివ్వనుంది.

ఈ నూతన నిర్ణయాల ప్రకారం, నెలవారీ సీజన్ టికెట్ల జారీకి ఇప్పటివరకు ఉన్న దూర పరిమితిని టీజీఎస్ ఆర్టీసీ పూర్తిగా తొలగించింది. నిర్దేశించిన రూట్ మరియు ఛార్జీల నిబంధనలకు లోబడి, ప్రయాణికులు ఇకపై ఎలాంటి దూర పరిమితి లేకుండా నెలవారీ సీజన్ టికెట్లను పొందవచ్చు. పాస్ ధరలను మరింత తగ్గించే క్రమంలో టోల్ ప్లాజా ఛార్జీలను ప్రస్తుతం ఉన్న 25 రోజులకు బదులుగా కేవలం 20 రోజులకు మాత్రమే లెక్కించనున్నారు. అంతేకాకుండా, సాధారణ ప్రయాణికులకు మెరుగైన ప్రయాణ ఎంపికను అందించేందుకు డీలక్స్ నెలవారీ సీజన్ టికెట్లను టీజీఎస్ ఆర్టీసీ ప్రవేశపెడుతోంది. ఈ పాస్‌లు 'ఇ-డీలక్స్' సర్వీసులలో ప్రయాణానికి కూడా చెల్లుబాటు అవుతాయి.

ఇక నెలవారీ సీజన్ టికెట్ హోల్డర్లకు ప్రత్యేక ప్రయోజనంగా హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్గొండ మరియు కరీంనగర్ నగరాల్లో నడిచే అన్ని కేటగిరీల సిటీ బస్సు సర్వీసులలో ఆదివారాల్లో ఉచితంగా ప్రయాణించే వెసులుబాటును కల్పించారు.

అయితే, ఈ సౌకర్యం గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని పుష్పక్ ఎయిర్‌పోర్ట్ లైనర్ సర్వీసులకు మరియు ఇతర ప్రభుత్వ సెలవు దినాలకు వర్తించదు.

అదేవిధంగా ప్రయాణ సౌలభ్యం కోసం 'కాంబి టికెట్' సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తెచ్చారు. దీని కింద ప్రతి ప్రయాణానికి అదనంగా 20 రూపాయలు చెల్లించి కాంబి టికెట్ తీసుకోవడం ద్వారా పల్లెవెలుగు మంత్లీ సీజన్ టికెట్ హోల్డర్స్ ఎక్స్‌ప్రెస్ మరియు ఇ-ఎక్స్‌ప్రెస్ బస్సులలోనూ, అలాగే ఎక్స్‌ప్రెస్ ఎంఎస్‌టీ హోల్డర్లు డీలక్స్ ఇ-డీలక్స్ బస్సులలోనూ ప్రయాణించవచ్చు. అయితే పల్లెవెలుగు పాస్‌దారులకు డీలక్స్ లేదా ఇ-డీలక్స్ బస్సులలో అనుమతి ఉండదు.

అదనంగా, తమకు నిర్దేశించిన రూట్ కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని ఇతర మార్గాల్లో ప్రయాణించే సీజన్ టికెట్ హోల్డర్లకు సూపర్ లగ్జరీ మరియు అంతకంటే పైస్థాయి కేటగిరీ బస్సుల బేసిక్ టికెట్ ఛార్జీపై 10 శాతం ప్రత్యేక తగ్గింపు లభిస్తుంది. దీర్ఘకాలిక పాస్‌లు తీసుకునే వారికి ప్రోత్సాహకంగా, రెండు నెలల సీజన్ టికెట్ కొనుగోలు చేసే ప్రయాణికులకు ఎటువంటి అదనపు రుసుము లేకుండా అదనంగా 5 రోజుల వ్యాలిడిటీని, మూడు నెలల సీజన్ టికెట్ తీసుకునే వారికి అదనంగా 10 రోజుల వ్యాలిడిటీని సంస్థ కల్పిస్తోంది. అన్నింటికంటే ముఖ్యంగా మహిళా ప్రయాణికులలో సీజన్ టికెట్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక రాయితీని ప్రవేశపెట్టింది. దీని కింద టోల్ ఛార్జీలతో సహా సీజన్ టికెట్ ఛార్జీలను ప్రస్తుతం ఉన్న 20 రోజులకు బదులుగా కేవలం 15 రోజులకు మాత్రమే లెక్కించనుండటంతో మహిళలకు భారీగా డబ్బు ఆదా కానుంది.

"టీజీఎస్ ఆర్టీసీతో ప్రయాణించండి - మరింత ఆదా చేయండి" అనే నినాదంతో తీసుకొచ్చిన ఈ నూతన సౌకర్యాలను విద్యార్థులు, ఉద్యోగులు మరియు నిత్య ప్రయాణికులందరూ గరిష్టంగా సద్వినియోగం చేసుకోవాలని సంస్థ కోరుతోంది. 14.11.2026 శనివారం నుంచి అందుబాటులోకి రానున్న ఈ సవరించిన ఎంఎస్‌టీ పథకాల ద్వారా సురక్షితమైన, పొదుపైన సుఖవంతమైన ప్రయాణాన్ని ఆస్వాదించాలని టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం విజ్ఞప్తి చేస్తోంది.

ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

-- 5వ రోజు: బస్ స్టాండ్‌లు, మెట్రో స్టేషన్‌లు, ఆసుపత్రులు, పాఠశాలలు మరియు బహిరంగ ప్రదేశాల శుభ్రత

హైదరాబాద్, నవంబర్ 13, జన తెలంగాణ

కొనసాగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా, జీహెచ్ఎంసీ 5వ రోజున నగరంలోని వివిధ సర్కిళ్లు మరియు జోన్‌లలో విస్తృతమైన పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టింది. బస్ స్టాండ్‌లు, మెట్రో స్టేషన్‌లు, రైల్వే స్టేషన్‌లు, ఆసుపత్రులు, పాఠశాలలు మరియు ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలతో సహా ప్రజా సేవా ప్రదేశాలలో శుభ్రతను మెరుగుపరచడం మరియు పరిశుభ్రమైన వాతావరణాన్ని కాపాడటంపై ఈ కార్యక్రమాలు దృష్టి సారించాయి.

తార్నాక సర్కిల్-43లో, తార్నాక బస్ స్టాప్, ఆర్టీసీ ఆసుపత్రి బస్ స్టాప్, టీఎస్ఆర్టీసీ ఆసుపత్రి, నామల్గుండు బస్ స్టాప్, చిలకలగూడ బస్ స్టాప్ మరియు బౌద్ధనగర్ వార్డ్ కార్యాలయ ప్రాంగణాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. జూబ్లీ హిల్స్ సర్కిల్‌లో డీఈఈ, ఎస్ఎస్, ఎస్ఎఫ్ఏలు మరియు ఏఈ (ఎస్డబ్ల్యూఎం)ల భాగస్వామ్యంతో మెట్రో స్టేషన్ల కింద మరియు బస్ స్టాప్‌ల వద్ద కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టబడ్డాయి.

చంద్రాయణగుట్ట సర్కిల్-23లో, యూపీహెచ్‌సీ బర్కాస్ మరియు సుబ్రమణ్యం కాలనీ వార్డు కార్యాలయ ప్రాంగణాలలో పారిశుధ్య పనులు చేపట్టారు. కావడిగూడ సర్కిల్-40 మరియు ముషీరాబాద్ సర్కిల్-41లోని బస్ స్టాండ్‌లు, ఆసుపత్రులు మరియు పాఠశాలలలో కూడా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు.

అత్తాపూర్ సర్కిల్-20లో, డీఈఈ పర్యవేక్షణలో బస్ స్టాండ్‌లు, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, కార్యాలయ ప్రాంగణాలు మరియు బుద్వేల్ రైల్వే స్టేషన్‌ను శుభ్రపరిచారు. ఇంకా, మసబ్ ట్యాంక్ సర్కిల్-34లోని మెహదీపట్నం బస్ స్టాప్ మరియు కూరగాయల మార్కెట్ వద్ద, అలాగే సంతోష్ నగర్ సర్కిల్-25లోని బస్ స్టాప్‌ల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు.

మొత్తంగా, ఈ డ్రైవ్ సందర్భంగా 180 ప్రజా సేవా కేంద్రాలను శుభ్రపరచగా, 26 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను తొలగించారు. నగరం అంతటా నిరంతర పారిశుధ్య ప్రయత్నాల ద్వారా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన ప్రజా ప్రదేశాలను నిర్ధారించడానికి జీహెచ్ఎంసీ కట్టుబడి ఉంది.

నిర్మాణ రంగంలోనూ శుద్ధి జలాల వినియోగానికి శ్రీకారం

ఎంఎంసీ పరిధిలో తొలిసారిగా నిర్మాణ పనులకు ఎస్టీపీ శుద్ధి జలాలు
గ్రీన్ వాటర్ ట్యాంకర్లను ప్రారంభించిన ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి
స్వచ్ఛందంగా ముందుకొచ్చిన తొలి నిర్మాణ సంస్థ వాసవి గ్రూప్
మూడు ఎస్టీపీల నుంచి రోజుకు 56 లక్షల లీటర్ల
శుద్ధి జలాలు అందుబాటులోకి
నిర్మాణ పనులకు తాగునీరు, భూగర్భ జలాలకు బదులుగా శుద్ధి జలాలనే వినియోగించాలి

హైదరాబాద్ నవంబర్ 13 జన తెలంగాణ



హైదరాబాద్ మహానగరంలో తాగునీటి సంరక్షణ, శుద్ధి జలాల పునర్వినియోగాన్ని ప్రోత్సహించేందుకు జలమండలి చేపట్టిన డయల్-ఎ-గ్రీన్ ట్యాంకర్ కార్యక్రమం నిర్మాణ రంగానికి విస్తరించింది. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలో తొలిసారిగా నిర్మాణ పనులకు ఎస్టీపీల్లో తృతీయ దశలో శుద్ధి చేసిన నీటిని వినియోగించే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు.

వాసవి ఆనంద నిలయం నిర్మాణ ప్రాంగణంలో ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి గ్రీన్ వాటర్ ట్యాంకర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుద్ధి జలాలను వినియోగించేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన తొలి నిర్మాణ సంస్థగా వాసవి గ్రూప్ నిలిచింది.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాబోయే వేసవిలో నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనులకు తాగునీరు, భూగర్భ జలాలకు బదులుగా టెర్షియరీ శుద్ధి జలాలను వినియోగించాలని సూచించారు. అన్ని నిర్మాణ సంస్థలు ఈ నిబంధనలను పాటించేలా చర్యలు చేపట్టాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ముందుకొచ్చిన వాసవి గ్రూప్‌ను అభినందించారు.

జలమండలి మల్కాజిగిరి రీజియన్ ఈడీ ఎస్. పంకజ మాట్లాడుతూ.. నిర్మాణ ప్రాంగణాల్లో కాంక్రీట్ క్యూరింగ్, దుమ్ము నియంత్రణ, శుభ్రపరిచే పనులకు మాత్రమే శుద్ధి జలాలను వినియోగించాలని సూచించారు. శుద్ధి జలాల వినియోగాన్ని పర్యవేక్షించేందుకు ఎంఎంసీ ఏసీపీలు, జలమండలి డీజీఎంలతో సంయుక్త బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

మూడు ఎస్టీపీల నుంచి 56 లక్షల లీటర్లు:

ఎంఎంసీ పరిధిలోని సరూర్‌నగర్ (2.50 ఎంఎల్‌డీ), పటేల్ చెరువు (2.50 ఎంఎల్‌డీ), సఫిల్‌గూడ (0.60 ఎంఎల్‌డీ) ఎస్టీపీల నుంచి రోజుకు మొత్తం 5.60 ఎంఎల్‌డీ (56 లక్షల లీటర్లు) టెర్షియరీ శుద్ధి జలాలు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు.

ఈ నీటిని జలమండలి ఉచితంగా అందిస్తుందని, వినియోగదారులు రవాణా ఖర్చులు మాత్రమే భరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నిర్మాణ సంస్థలు తమ సొంత ట్యాంకర్లను గ్రీన్ వాటర్ ట్యాంకర్లుగా నమోదు చేసుకోవచ్చని, లేదంటే డయల్-ఎ-గ్రీన్ ట్యాంకర్ ద్వారా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు 155313 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జలమండలి ఈడీ పంకజ, డైరెక్టర్ బి. నారాయణ, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, ఎంఎంసీ, జలమండలి అధికారులు, వాసవి గ్రూప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్ ద్వారా తెలంగాణ పెట్టుబడులకు అనుకూలం

మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 13 జన తెలంగాణ



భారత్ సమ్మిట్ ద్వారా తెలంగాణ పెట్టుబడులకు అనుకూలమని ప్రపంచానికి చాటడమే ప్రభుత్వ ఉద్దేశం డిసెంబర్ 7,8,9 తేదీల్లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని పేర్కొన్నారు హైదరాబాద్ వాతావరణం పెట్టుబడులకు అనుకూలం ఉందని ఇందులో భాగంగా కర్టెన్ రైజర్ ఢిల్లీతో పాటు వివిధ ప్రాంతాల్లో కర్టెన్ రైజర్ కార్యక్రమాలు నిర్వహించాం. అని ముంబై, అహ్మదాబాద్ లోనూ కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నాం అని నవంబర్ 13, 14 తేదీల్లో భారత్ సమ్మిట్ కు 70 దేశాల నుంచివెయ్యి మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు భారత్ సమ్మిట్ కు ఆహ్వానించిన కొంతమందికి మొదట అనుమతులు ఇచ్చిన కేంద్రం.. ఇప్పుడు నిరాకరించింది తెలంగాణ ప్రజలకు అనుకూలంగా ఏ నిర్ణయాలు తీసుకున్నా బీజేపీ, బీఆరెస్ వ్యతిరేకిస్తున్నాయి వివిధ రంగాల్లో వివిధ హోదాలలో ఉన్న వ్యక్తులను భారత్ సమ్మిట్ కు ఆహ్వానించాం అని తెలిపారు నగరాన్ని ప్రత్యక్షంగా చూసి, పారిశ్రామిక విధానాలను తెలుసుకుంటారని భారత్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని కిషన్ రెడ్డి, రాంచందర్ రావు, కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు పెట్టుబడులను ఆహ్వానించి 2034 నాటికి 1 ట్రిలియన్ ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం అని మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్డును, తుమ్మిడిహట్టిని, ఇలా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా బీజేపీ, బీఆరెస్ వ్యతిరేకిస్తున్నాయనీ వారు వ్యతిరేకించేది కాంగ్రెస్ ను కాదు... తెలంగాణ ప్రజలను.కేంద్ర ప్రభుత్వానికి గిగ్ వర్కర్స్ ను ఆదుకునే ఆలోచన లేదు అని తెలిపారు గిగ్ వర్కర్స్ చట్టాన్ని రేపటి నుంచి అమలు చేయబోతున్నాం రాహుల్ గాంధీ చేతుల మీదుగా గిగ్ వర్కర్స్ పాలసీ అమలును ప్రారంభించబోతున్నాం అని భారత్ సమ్మిట్ లో ముగింపు సందేశాన్ని ఇచ్చేందుకు రాహుల్ గాంధీ హైదరాబాద్ వస్తున్నారు ప్రధాని మోదీ ఇతర దేశాలకు వెళ్లి ఉపన్యాసాలు ఇస్తారు, విదేశాలలో సదస్సులు నిర్వహిస్తారన్నారు మోదీ ఏది చేసినా కరెక్టు.. రాహుల్ గాంధీ చేస్తే తప్పు అన్నట్లుగా బీజేపీ వ్యవహరిస్తుందనీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని బీజేపీ ఎందుకు వ్యతిరేకిస్తోంది బీజేపీ వైఖరి నియంతృత్వ వైఖరి అని ప్రజాస్వామ్యంలో అందరి అభిప్రాయాలు తీసుకుంటాం సుపరిపాలన కోసం రాజ్యాంగాన్ని 106 సార్లు మనం సవరించుకున్నాం అని తెలిపారు ప్రపంచ శాంతి కోసం చర్చ జరగాల్సిన అవసరం ఉంది భారత్ సమ్మిట్ కోసం ఇక్కడికి వచ్చిన ప్రతీ అతిథి తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారుతారు. ఇప్పటికైనా బీజేపీ నాయకులు విజ్ఞత ప్రదర్శించాలన్నారు మీకు కడుపులో విషం ఉండొచ్చు.. అది తెలంగాణ ప్రజలపై ప్రదర్శించకండి రాహుల్ గాంధీ బీజేపీని ఓడించి దేశానికి ప్రధాని అవుతారని బీజేపీ భయపడుతోందనీ మీ రాజకీయాల కోసం రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనను వ్యతిరేకించొద్దు ఢిల్లీల్లో గ్లోబల్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమానికి పీయూష్ గోయల్ వస్తే మీరు స్వాగతించారు.. కానీ భారత్ సమ్మిట్ కు రాహుల్ గాంధీ వస్తే విమర్శిస్తారా? అని పేర్కొన్నారు

HMDA ఆధ్వర్యంలో భూముల ఈ-వేలానికి సంబంధించి నిర్వహించనున్న ప్రీ-బిడ్ సమావేశం తేదీ 18.11.2026 నుండి 17.11.2026కు ముందస్తుగా మార్పు

హైదరాబాద్ నవంబర్ 13 జన తెలంగాణ

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎవీణూ) పరిధిలోని వివిధ ప్రాంతాలలో ఉన్న భూముల ప్లాట్ల ఈ-వేలానికి సంబంధించి, ఎవీణూ ఎస్టేట్ మేనేజ్‌మెంట్ యూనిట్ ద్వారా నోటిఫికేషన్ నెం. 15649/జువీఖ/ూబష్అశీఅం/ఎవీణూ/2026, తేదీ: 24.10.2026జారీ చేయబడింది.

సదరు ఈ-వేలం నోటిఫికేషన్ ప్రకారం, క్రింది భూములకు సంబంధించి ప్రీ-బిడ్ సమావేశం తొలుత 18.11.2026 తేదీన నిర్వహించనున్నట్లు ప్రకటించడమైనది.

1. ఎఖణూ హైట్స్ లేఅవుట్ -- సర్వే నెం. 102/1, హకీంపేట్ గ్రామం, శేక్‌పేట్ మండలం, హైదరాబాద్ జిల్లా.
2. నియోపోలిస్ లేఅవుట్ -- ప్లాట్ నెం. 17, నియోపోలిస్ లేఅవుట్, సర్వే నెంబర్లు 239 ఉ 240, కోకాపేట్ గ్రామం, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా.
3. మూసాపేట్ భూమి -- ప్లాట్ నెం. 1, సర్వే నెంబర్లు 121/ూ నుండి 141 వరకు, 146, 147, 155 నుండి 157 వరకు, మూసాపేట్ గ్రామం, కూకట్‌పల్లి మండలం, మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లా.

అయితే, పరిపాలనా కారణాల దృష్ట్యా ప్రీ-బిడ్ సమావేశం తేదీని 18.11.2026 నుండి 17.11.2026కు ముందస్తుగా మార్పు చేయాలని ఎవీణూ నిర్ణయించింది.

ఈ నేపథ్యంలో, పై పేర్కొన్న ఆస్తుల ఈ-వేలంలో పాల్గొనడానికి ఆసక్తి కలిగిన బిడ్డర్లు సవరించిన ప్రీ-బిడ్ సమావేశం తేదీని గమనించి, సమావేశంలో పాల్గొనేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించడమైనది.

ఇక్కడ ముఖ్యంగా గమనించవలసిన విషయమేమిటంటే, ఈ తేదీ మార్పు కేవలం ప్రీ-బిడ్ సమావేశానికి మాత్రమే వర్తిస్తుంది. ఈ-వేలం నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఈ-వేలం తేదీలు, రిజిస్ట్రేషన్ మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (జువీణ) చెల్లింపునకు చివరి తేదీ, కనీస బిడ్ పెంపు మొత్తాలు మరియు ఇతర నిబంధనలు, షరతులలో ఎలాంటి మార్పు ఉండదు. అవన్నీ యథాతథంగా కొనసాగుతాయి.

మరిన్ని వివరాల కోసం ఆసక్తి గల బిడ్డర్లు ఎవీణూ వెబ్‌సైట్ https://hmda.gov.in/auctions/ లేదా మీూజ ఈ-కామర్స్ పోర్టల్ https://www.mstcecommerce.com ను సందర్శించవచ్చు.

ఇన్ముల్నర్వ లేఅవుట్ ఈ-వేలానికి ముందు హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ప్రీ-బిడ్ సమావేశం



భారీ స్పందన

హైదరాబాద్, నవంబర్ 13, జన తెలంగాణ

ఇన్ముల్నర్వ లేఅవుట్‌లో 45 నివాస ప్లాట్ల ఈ-వేలం నిర్వహణకు ముందు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) శుక్రవారం ప్రీ-బిడ్ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి వేలంలో పాల్గొనడానికి ఆసక్తి చూపుతున్న పలువురు ఔత్సాహిక బిడ్డర్ల నుంచి మంచి స్పందన లభించింది.

ఈ సమావేశంలో హెచ్ఎండీఏ అధికారులు ఈఈ దన్మోహన్ సింగ్, తహసీల్దార్ వై.టి. వెంకటేశ్వర్లు, డీఈఈ అభిలాష్, ఏఈఈ శ్రవణ్ పాల్గొన్నారు.

హెచ్ఎండీఏ లావాదేవీల సలహాదారు సంస్థ కేపీఎంజీకి చెందిన శ్రీ కల్యాణ్ లేఅవుట్‌కు ఉన్న రవాణా అనుసంధానం, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, పరిసర ప్రాంతంలో అభివృద్ధికి ఉన్న అవకాశాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ-వేలంలో పాల్గొనేందుకు అవసరమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియ, విధివిధానాలను ఎంఎస్‌టీసీ లిమిటెడ్‌కు చెందిన శ్రీ దినేష్ వివరించారు.

అలాగే బిడ్డింగ్ ప్రక్రియ, ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఈఎండీ), చెల్లింపు నిబంధనలు, అభివృద్ధి ప్రమాణాలకు సంబంధించి ఔత్సాహిక బిడ్డర్లు అడిగిన సందేహాలకు హెచ్ఎండీఏ అధికారులు సమాధానాలు ఇచ్చారు.

ఈ-వేలం 2026 నవంబర్ 23న నిర్వహించనుండగా, రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ 2026 నవంబర్ 21. మరిన్ని వివరాలు, సహాయం కోసం ఆసక్తి గల బిడ్డర్లు హెచ్ఎండీఏ హెల్ప్‌లైన్ నంబర్ 7416835522 ను సంప్రదించవచ్చు. అలాగే ఈ-వేలం, పాల్గొనే విధానాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం హెచ్ఎండీఏ అధికారిక వెబ్‌సైట్ ఇఇఇ.ష్ట్రఎఝ.స్త్రశీజ.అఅను సందర్శించవచ్చు.

10 రోజుల పాటు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

సైబరాబాద్ నవంబర్ 13 జన తెలంగాణ



సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ గారి ఆదేశాల మేరకు కార్పొరేషన్ పరిధిలో 10 రోజుల పాటు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ మొదటి రోజులో భాగంగా నార్సింగి సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల యందు చెత్త కుప్పలు శుభ్రం చేసుకోవడం, ఓపెన్ ప్లాట్ ల యందు చెత్తను తలగించుకోవడం మరియు ఇలాంటి ఓపెన్ ప్లాట్ ల యందు చేత పడకుండా తగిన జాగ్రత్తలు తీస్కునే విధంగా ప్లాట్ యజమానులకు తెలియచేయడం, శాస్త్రీయ పద్ధతి లో చెత్తను తరలించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమలో భాగంగా సైబరాబాద్ అడిషనల్ కమీషనర్ (శానిటేషన్) డిప్యూటి కమీషనర్ మణికొండ లోని వివిధ ప్రాంతాలను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 14, 2026

హరిత ప్లాజా, బేగంపేట, హైదరాబాద్

దేశం గర్వించేలా ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలి: మంత్రి వాకిటి శ్రీహరి
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతోనే తెలంగాణకు ఖేలో ఇండియా నిర్వహణ అవకాశం-వాకిటి శ్రీహరి
మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి భవిష్యత్ తరాలకు అందించాలి.. డిప్యూటీ కలెక్టర్లకు పూర్తి అధికారాలు ఇస్తున్నాం-మంత్రి వాకిటి శ్రీహరి
అనవసర ఖర్చులు వద్దు.. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు సాధించాలి-మంత్రి వాకిటి శ్రీహరి
యువతను రీల్స్, బెట్టింగ్ మహమ్మారి నుంచి బయటకు తీసుకురావాలి -మంత్రి వాకిటి శ్రీహరి
ఖేలో ఇండియా నిర్వహనపై డిప్యూటీ కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం
బేగంపేటలోని టూరిస్ట్ ప్లాజాలో సమావేశం
సమావేశంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ప్రభుత్వ స్పెషల్ సీఎస్ వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ ఎజడఎండీ సోనిబాలాదేవి, వివిధ జిల్లాల డిప్యూటీ కలెక్టర్లు, స్పోర్ట్స్ విభాగాల అధికారులు





హైదరాబాద్ నవంబర్ 13 జన తెలంగాణ

దేశం గర్వించేలా, తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను జాతీయ స్థాయిలో చాటిచెప్పేలా ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026ను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు పిలుపునిచ్చారు. ఖేలో ఇండియా నిర్వహణ తెలంగాణకు రావడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదల, కృషి ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

బేగంపేటలోని టూరిస్ట్ ప్లాజాలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణపై వివిధ జిల్లాల డిప్యూటీ కలెక్టర్లు, క్రీడా శాఖ అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మంత్రి మాట్లాడారు.

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణకు తెలంగాణను ఎంపిక చేయడం రాష్ట్రానికి దక్కిన గౌరవమని మంత్రి పేర్కొన్నారు. గతంలో శ్రీనగర్‌లో కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయాను కలిసి ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణ బాధ్యతలను తెలంగాణకు ఇవ్వాలని కోరిన విషయాన్ని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో ప్రయత్నించి ఖేలో ఇండియా గేమ్స్‌ను తెలంగాణకు తీసుకువచ్చారని తెలిపారు.

ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహించడంలో విఫలమైతే రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, అందువల్ల ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. వచ్చిన అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు సాధించేందుకు మార్గం సుగమం అవుతుందని చెప్పారు.

ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న సవాళ్లు, పరిమితులు ఏమిటో ముందుగా అర్థం చేసుకోవాలని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా పట్టుదలతో లక్ష్యం వైపు ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. యుద్ధంలో విజయం సాధించాలంటే పక్కా ప్రణాళిక, సమన్వయం, కార్యాచరణ ఎంత ముఖ్యమో.. ఖేలో ఇండియా నిర్వహణలోనూ అదే స్ఫూర్తితో పనిచేయాలని అన్నారు.

క్రీడా పోటీల నిర్వహణ కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి, వాటిని భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు డిప్యూటీ కలెక్టర్లకు అవసరమైన అన్ని అధికారాలను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని, అనవసరమైన ఖర్చులతో ప్రభుత్వ నిధులను వృథా చేయవద్దని స్పష్టం చేశారు.

ఖేలో ఇండియా నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావివ్వకుండా, ప్రభుత్వానికి ఎలాంటి మచ్చ రాకుండా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు.

యువతలో క్రీడా సంస్కృతి పెంపొందించాలి-మంత్రి వాకిటి శ్రీహరి

నేటి యువత రీల్స్, సోషల్ మీడియాను ఫ్యాషన్‌గా ఎంచుకుంటున్నారని, యువత క్రీడల వైపు మళ్లాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా యువతను పట్టిపీడిస్తున్న బెట్టింగ్ భూతం నుంచి బయటకు తీసుకురావాలని, క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేయాలని పిలుపునిచ్చారు.

మణిపూర్ రాష్ట్రంలో గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడా సంస్కృతిని ఆదర్శంగా తీసుకుని తెలంగాణలోని ప్రతి గ్రామంలో క్రీడా వాతావరణాన్ని పెంపొందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి సరైన శిక్షణ, ప్రోత్సాహం, అవకాశాలు కల్పించాలని తెలిపారు.

ఖేలో ఇండియా గేమ్స్ కేవలం క్రీడా పోటీలు మాత్రమే కాకుండా తెలంగాణలో క్రీడా రంగ అభివృద్ధికి, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ఒక గొప్ప వేదికగా నిలవాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు.

ఖేలో ఇండియా నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి: శివసేనా రెడ్డి

క్రీడల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు.. పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు: స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి

ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ.. ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి చేసిన కృషి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న గౌరవం కారణంగా ఖేలో ఇండియా నిర్వహణ బాధ్యతలు తెలంగాణకు దక్కాయని పేర్కొన్నారు.

డిప్యూటీ కలెక్టర్ల పనితీరును గుర్తించి, ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీల నిర్వహణ బాధ్యతలను ముఖ్యమంత్రి వారికి అప్పగించారని తెలిపారు. ప్రతి అధికారి ఈ బాధ్యతను ఒక సవాల్‌గా స్వీకరించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఖేలో ఇండియా నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయవద్దని, పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని, పనుల్లో నాణ్యత, వేగం ఉండేలా చూడాలని ఆదేశించారు.

దేశవ్యాప్తంగా తెలంగాణ ప్రతిష్టను చాటిచెప్పేలా ఈ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించాలని, నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు. ఈ గేమ్స్‌ను ఒక బాధ్యతగా, ప్రతిష్టాత్మక కార్యక్రమంగా భావించి అధికారులు అంకితభావంతో పనిచేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శివసేన రెడ్డి హెచ్చరించారు.

రూ.203 కోట్లతో ఖేలో ఇండియా నిర్వహణకు ఏర్పాట్లు: ప్రభుత్వ స్పెషల్ సీఎస్ వాణీ ప్రసాద్

రూ.120 కోట్లతో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి-స్పెషల్ సీఎస్ వాణీ ప్రసాద్

ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన క్రీడా వేదికలను సిద్ధం చేస్తున్నామని ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణీ ప్రసాద్ తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, కోచ్‌లు, అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

ఖేలో ఇండియా నిర్వహణ కోసం మొత్తం రూ.203 కోట్లతో ఏర్పాట్లు చేపడుతున్నామని, ఇందులో రూ.120 కోట్లను క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేటాయించి పనులు చేపడుతున్నామని వివరించారు.

పనుల అమలులో స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగేందుకు డిప్యూటీ కలెక్టర్లకు లిస్ట్ ఆఫ్ వర్క్స్, లిస్ట్ ఆఫ్ ఎక్విప్‌మెంట్ విధానాన్ని అనుసరించాలని ఆదేశిస్తున్నామని తెలిపారు. తాగునీటి సరఫరా, ఇతర ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కోచ్‌లు, క్రీడాకారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.

అన్ని స్టేడియాలను సిద్ధం చేస్తున్నాం: సోనిబాలాదేవి

11 స్టేడియాలు సిద్ధం.. మరో 5 స్టేడియాల్లో పనులు కొనసాగుతున్నాయి: స్పోర్ట్స్ అథారిటీ వీసీ అండ్ ఎండీ సోనిబాలాదేవి

ఖేలో ఇండయా గేమ్స్ నిర్వహణ కోసం రాష్ట్రంలోని అన్ని స్టేడియాలను సిద్ధం చేస్తున్నామని స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనిబాలాదేవి తెలిపారు. ఇప్పటికే 11 స్టేడియాలు సిద్ధంగా ఉన్నాయని, మరో 5 స్టేడియాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రత్యేక పోర్టల్‌ను ఏర్పాటు చేశామని, ప్రతి పనికి సంబంధించిన వివరాలు, పురోగతిని ఐఎంఎస్ (xమీ) పోర్టల్‌లో నిరంతరం అప్‌డేట్ చేయాలని డిప్యూటీ కలెక్టర్లకు సూచించారు.

ప్రతి అధికారి ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని చిత్తశుద్ధితో పనిచేయాలని, సమన్వయంతో అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేసి ఖేలో ఇండియా గేమ్స్‌ను విజయవంతం చేయాలని సోనిబాలాదేవి కోరారు.

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరం

క్రీడలు ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా రోజు వారి కార్యకలాపాలను చాలా హుషారుగా చేపడుతారు
పాఠశాల స్థాయిలో అనేక పోటీలను నిర్వహించడం జరుగుతుంది
అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేసి ఉత్సాహం అందించడం జరుగుతుంది
పాఠశాలలో వినుత్నంగా విక్టరీ ల్యాప్
వివిధ క్రీడల్లో పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం
పలు పాటలపై నృత్యాలుచేసి ఆకర్షించారు
భారతదేశంలో ఎంత మంది క్రీడాకారులు మనకు స్ఫూర్తిదాయకం
మార్గదర్శకం
వారి అంకితభావం ఏకాగ్రత కొలువలేనివి



కరీంనగర్ నవంబర్ 13 జన తెలంగాణ

విద్యార్థుల జీవితంలో క్రీడలు చాలా ప్రభావితం చేస్తాయని ప్రతి విద్యార్థి క్రీడలలో పాల్గొనటానికి ఆసక్తి ప్రదర్శించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వినుత్నంగా నిర్వహించినటువంటి విక్టరీ ల్యాప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.

ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో క్రీడా పతాకాన్ని ఎగురవేసారు మరియు వివిధ విభాగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు

, విద్యార్థుల సర్వతోముఖ వికాసానికి క్రీడలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. క్రీడా దిగ్గజాల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకొని నిరంతరం సాధన చేయాలని పిలుపునిచ్చారు. గెలుపు మాత్రమే విజయానికి కొలమానం కాదని, ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొని మరింత ఉన్నత స్థాయికి ఎదగడమే నిజమైన విజయమని ఉద్బోధించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థి ప్రదేశించినటువంటి మాక్ డ్రిల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

అనంతరం వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. విజేతలను అభినందిస్తూ, ప్రతి ఒక్కరిలోనూ దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

'విజయం అనేది ఒక్కరోజులో సాధించేది కాదు.. నిరంతర సాధన, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో నిర్మించుకునే ప్రయాణం' అనే సందేశాన్ని చాటుతూ నిర్వహించిన విక్టరీ ల్యాప్ వేడుకలు విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని, స్ఫూర్తిని నింపాయి.

మన దేశ క్రీడాకారులైన మేజర్ ధ్యాన్చంద్, కపిల్ దేవ్ సచిన్ టెండూల్కర్ విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ గంగోలి రాహుల్ ద్రవిడ్, బల్బీర్ సింగ్, అవనీ లేఖరా, సుమిత్ అంటిల్, సైనా నెహ్వాల్, పంకజ్ అద్వానీ, సానియా మీర్జా, సుశీల్ కుమార్, పి.టి.ఉష, మిల్కా సింగ్, విశ్వనాథన్ ఆనంద్, మేరీకోమ్, అభినవ్ బింద్ర మరియు తదితరులు భారతదేశ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకం ఉ మార్గదర్శకమని వారు ఆడిన ఆట ఎవరు కూడా ఆడలేరని, చాలా చక్కటి క్రీడా ప్రదర్శనతో ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు.

అదేవిధంగా వివిధ క్రీడల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు శు భాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమం అనంతరం విద్యార్థులందరూ వివిధ పాటల మీద నృత్యాలు చేశారు మరియు ఆకర్షించారు. ప్రధానంగా తుజ్మే రబ్ దిక్త హై, యాలలో...యాలలో ఇరుముడి చిత్రం నుండి పాట నృత్యాలు అత్యంత ఆకట్టుకున్నాయి స్ఫూర్తినింపాయి.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

వయసు 23.. ఆస్తి రూ.3.95 లక్షల కోట్లు !

ఇంటర్నెట్‌డెస్క్: ఏఐ స్టార్టప్ సంస్థ 'మెర్కర్' సహ వ్యవస్థాపకులు బ్రెందన్ ఫూడీ (దీతీవఅఝుఅ ఖీశీశీఎఎ), ఆదర్శ్ హిరేమత్ (ఝాఝుతీంష్ట్ర ఎఱతీవఎఝ్ష్ట్ర), సూర్య మిధా (ఝాబతీఝు వీఱఎష్ట్రు) ఔరా అనిపించారు. స్వయం కృషితో అత్యంత పిన్న వయస్సులోనే బిలియనీర్ల జాబితాలో చేరిన వీరంతా.. తాజాగా తమ సంపదను రెట్టింపు చేసుకున్నారు. నిధుల సమీకరణలో భాగంగా మెర్కర్ సంస్థ తాజాగా 750 మిలియన్ డాలర్లు (సుమారు రూ.7,064 కోట్లకు పైగా) సమీకరించింది. దీంతో ఆ సంస్థ విలువ 20 బిలియన్ డాలర్లకు (దాదాపు రూ.18.85 లక్షల కోట్లకు పైగా) చేరింది. సంస్థలో ఒక్కొక్కరికి 21 శాతం వాటా ఉండటంతో.. ఒక్కొక్కరు 4.2 బిలియన్ డాలర్లకుపైగా (దాదాపు రూ.3.95 లక్షల కోట్లకుపైగా) సంపాదించారు. మెర్కర్ సంస్థకు బ్రెందన్ ఫూడీ సీఈవోగా వ్యవహరిస్తుండగా.. ఆదర్శ్ హిరేమత్ సీటీవోగానూ, బోర్డు ఛైర్మన్‌గా సూర్య మిధా వ్యవహరిస్తున్నారు.

అక్టోబర్ నాటికి వారి ఒక్కొక్కరి సంపద 2.2 బిలియన్ డాలర్లు ఉండగా... తాజాగా అది రెట్టింపయింది. ఫోర్బ్స్ కథనం ప్రకారం.. బెంచ్ మార్క్, జనరల్ కెటలిస్ట్, ఎన్విడియా, సేల్స్‌ఫోర్స్ లాంటి అగ్రగామి సంస్థలు కూడా ఇందులో పెట్టుబడులు పెట్టాయి. అత్యంత పిన్న వయస్సులో (22 ఏళ్లు) బిలియనీర్లుగా ఎదిగి గతేడాదే ఈ ముగ్గురూ చరిత్ర సృష్టించారు. ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జూకర్‌బర్గ్ 23 ఏళ్ల వయసులో బిలియనీర్ కాగా.. పాలీ మార్కెట్ సీఈవో షైనే కోప్లాన్ 27 ఏళ్ల వయసులో ఆ మార్క్‌ను అందుకున్నారు. వారిని దాటేసి ఈ ముగ్గురూ ముందువరుసలో ఉన్నారు.

వారిద్దరూ ఇండో అమెరికన్లు

ఇంతటి ఘనత సాధించిన ముగ్గురిలో ఆదర్శ్ హిరేమత్, సూర్య మిధా భారతీయ సంతతికి చెందిన వారు. వారి పూర్వీకులు దిల్లీ నుంచి అమెరికా వెళ్లి స్థిరపడ్డారు. వీరిద్దరూ కాలిఫోర్నియాలోని శాన్‌జోస్ పాఠశాలలో చదువుకున్నారు. స్కూల్‌లో నిర్వహించిన చర్చా కార్యక్రమాల్లో ఒకే జట్టులో సభ్యులుగా ఉండేవాళ్లు. అలా ఒకే ఏడాది మూడు జాతీయ పాలసీ డిబేట్ ఛాంపియన్‌షిప్‌లను సొంతం చేసుకున్నారు. ఇలాంటి చర్చా కార్యక్రమాల్లోనే బ్రెందన్ ఫూడీ వీళ్లకు పరిచయమయ్యారు. అలా ముగ్గురూ స్నేహితులుగా మారి.. 2023లో 'మెర్కర్' స్టార్టప్ సంస్థను స్థాపించారు.

తెలంగాణ అండర్-19 బాలికల క్రికెట్ జట్టుకు అండగా నిలిచిన కేంద్ర మంత్రి బండి సంజయ్

ఢిల్లీలో చిక్కుకున్న 17 మంది క్రీడాకారిణులకు తక్షణ ప్రయాణ ఏర్పాట్లు
కేంద్ర మంత్రి చొరవతో సురక్షితంగా జమ్మూ కాశ్మీర్ చేరుకున్న జట్టు

కరీంనగర్ నవంబర్ 13 జన తెలంగాణ



జాతీయ స్థాయి అండర్-19 బాలికల క్రికెట్ పోటీలలో పాల్గొనేందుకు వెళ్తున్న తెలంగాణ జట్టుకు ఎదురైన ప్రయాణ కష్టాలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తక్షణమే పరిష్కరించారు.జమ్మూ కాశ్మీర్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు తెలంగాణ నుండి 17 మంది బాలికల క్రికెట్ బృందం బయలుదేరింది. అయితే, ఢిల్లీ నుండి జమ్మూ కాశ్మీర్ వెళ్లే క్రమంలో అనివార్య కారణాల వల్ల ప్రయాణపరమైన ఇబ్బందులు తలెత్తాయి. సమయానికి పోటీలకు చేరుకోలేమోనని క్రీడాకారిణులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

కరీంనగర్ బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు వేముల అనిల్ కుమార్ ద్వారా ఈ విషయం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి వెళ్లింది. సమాచారం అందిన వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి, సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి క్రీడాకారిణులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ప్రయాణ ఏర్పాట్లు చేయించారు. ఆయన చొరవతో 17 మంది క్రీడాకారిణులు సకాలంలో, సురక్షితంగా జమ్మూ కాశ్మీర్‌కు చేరుకున్నారు.

తమ కష్టకాలంలో వెంటనే స్పందించి అండగా నిలిచిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కు తెలంగాణ అండర్-19 బాలికల క్రికెట్ జట్టు సభ్యులు, కోచ్‌లు , క్రీడాకారిణుల తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ఈ సమస్యను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించిన కరీంనగర్ బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ వేముల అనిల్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టులో కరీంనగర్ మహిళా కళాశాల విద్యార్థుల సత్తా..

రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి

కరీంనగర్ నవంబర్ 13 జన తెలంగాణ



డిగ్రీ స్థాయిలో నిర్వహించిన 'జిజ్ఞాస' స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టులో కరీంనగర్ ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించి సత్తా చాటారు. కెమిస్ట్రీ, తెలుగు విభాగాల్లో విద్యార్థులు రూపొందించిన రెండు వేర్వేరు ప్రాజెక్టులకు ఈ ప్రతిష్టాత్మక బహుమతులు లభించాయి. కెమిస్ట్రీ విభాగం లో డాక్టర్ రావుల మొగిలి పర్యవేక్షణలో "ప్రిపరేషన్ అండ్ ఫిజికో కెమికల్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఎకో ఫ్రెండ్లీ బయో డిగ్రేడబుల్ పాలిమర్ డిరైవ్డ్ ఫ్రమ్ బనానా పీల్" (అరటి తొక్కల నుండి పర్యావరణ అనుకూల బయో డిగ్రేడబుల్ పాలిమర్ తయారీ) అనే అంశంపై జారా ఫాతిమా, నవ్యశ్రీ, సిరి చందన, వందన, సమీక్ష బృందం ద్వితీయ బహుమతి గెలుచుకుంది. తెలుగు విభాగం లోకాజీపేట వెంకటరమణ పర్యవేక్షణలో "దాశరథి గీతాలు - ఉద్యమ స్ఫూర్తి" అనే అంశంపై ఆశ్రిత, కృపామణి, హస్మిత, అర్చన, రమ్య, కోమలత బృందం రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది.

విజేతలకు మేయర్ శ్రీనివాస్, ఎస్.ఆర్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూడిగ్రీ స్థాయి నుంచే ఇలాంటి ప్రాజెక్టులు చేయడం వల్ల విద్యార్థుల్లో పరిశోధన పట్ల ఆసక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని పెద్ద పరిశోధనలు చేసేందుకు ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ, పీజీ తర్వాత పీహెచ్‌డీలో చేసే పరిశోధనలపై డిగ్రీ స్థాయి నుంచే అవగాహన పెంచుకోవడానికి జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి గైడ్‌లను కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి , అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

డ్రగ్స్, నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను అరికట్టాలి..

రెవెన్యూ నష్టాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి..
సైబరాబాద్ డిప్యూటి కమిషనర్ జె.హరికిషన్.

హైదరాబాద్ నవంబర్ 13 జన తెలంగాణ



డ్రగ్స్, నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను నివారించడానికి ఎక్సైజ్ యంత్రాంగం నిఘా పెంచాలని సైబరాబాద్ డిప్యూటి కమిషనర్ జె.హరికిషన్ అన్నారు.

ఆబ్కారీ భవన్ డీసీ కార్యాలయంలో శుక్రవారం ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

కొత్త బార్ల లైసన్సీదారుతో పనులు పూర్తి చేయించి, బార్లకు సంబంధించిన గ్యారెంటీలను కట్టించే విధంగా చర్యలు చేపట్టాలని, ఏ 4 షాప్స్‌కు సంబంధించి లైసన్స్ ఫీజులకు త్వరితగతిన కట్టించాలని సీఐలను, ఈఎస్‌లను అదేశించారు.

ఎక్సైజ్ శాఖ ఆదాయానికి నష్టం కలించే వాటిని గుర్తించాలని, వాటిని అరికట్టడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అదేశించారు.

వివిధ రూపాల్లో ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్న నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను రాకుండా అడ్డుకోవాలని, ఈవెంట్ పర్మిషన్లు తీసుకొని ఎన్‌డీపీఎల్ మద్యం వినియోగంపై తనిఖీలు నిర్వహించి అవసరమైన చర్యల చేపట్టాలని అన్నారు.

మరో పక్క లైసన్సీలు నిబంధనల మేరకు మద్యం అమ్మకాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ జి.శ్రీనివాసరెడ్డి, కుత్బుల్లాపూర్, షేర్‌లింగంపల్లి ఈఎస్‌లు పి.ప్రవీణ్, వై. రాధాకృష్ణారెడ్డి తోపాటు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 14, 2026

మినీ రిజర్వాయర్‌గా ఫాక్స్ సాగర్

పనులను ప్రారంభించిన హైడ్రా కమిషనర్
ఆక్రమణలు తొలగించి చెరువు అభివృద్ధికి శ్రీకారం
ప్రభుత్వ లక్ష్యం మేరకు మినీ ట్యాంక్‌బండ్ గా తీర్చిదిద్దేందుకు చర్యలు

హైదరాబాద్, నవంబర్ 13: జన తెలంగాణ

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల ప్రాంతంలో ఎంతో చారిత్రక వైభవం ఉన్న ఫాక్స్ సాగర్ పునరుద్ధరణ పనులను హైడ్రా శుక్రవారం ప్రారంభించింది. ఆక్రమణలతో పాటు దుర్గంధాన్ని తొలగించి చెరువుకు కొత్త రూపునిచ్చేందుకు హైడ్రా శ్రీకారం చుట్టింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం భూమి పూజ చేసి ఫాక్స్‌సాగర్ చెరువు పునరుద్ధరణ పనులను ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. జీడిమెట్ల ఫాక్స్ సాగర్ చెరువును పునరుద్ధరించి, మినీ రిజర్వాయర్ తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. ఏడాది కాలంలో ఇక్కడ అద్భుతమైన సరస్సును చూడబోతున్నారని పేర్కొన్నారు. చెరువు రూపురేఖలు మారి.. మినీ ట్యాంక్ బండ్‌గా దీనిని తీర్చిదిద్దుతామన్నారు. మురుగు నీరు, కెమికల్ వ్యర్థాలతో దుర్గంధభరితంగా ఈ చెరువు మారిపోయింది. పెద్దమొత్తంలో పూడిక ఉండడంతో భూమిలోకి నీరు ఇంకని పరిస్థితి నెలకొంది. దీంతో ఈ పరిసరాల్లో భూగర్భ జలాలు తగ్గిపోవడమే కాదు.. కొద్ది మొత్తంలో ఉన్నా.. అవి క్యాన్సర్ వంటి భయంకర వ్యాధులకు కారణమయ్యేవిగా మారాయి. ఇలాంటి తరుణంలో ఈ చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దే.. శుద్ధ జలాలతో నింపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా హైడ్రా చర్యలు చేపట్టింది. ఒకప్పుడు మురుగునీరు, గుర్రపుడెక్కతో చెరువు ఉణికినే కోల్పోయే విధంగా ఉన్న మాధాపూర్‌లోని తమ్మిడికుంట నేడు ఎంతో సుందరంగా హైడ్రా తీర్చిదిద్దింది. అలాగే ఫాక్స్ సాగర్‌ను కూడా అభివృద్ధి చేస్తున్నట్టు హైడ్రా కమిషనర్ చెప్పారు.



5 మీటర్ల మేర పూడిక తొలగింపు..

ప్లాస్టిక్, కెమికల్ వ్యర్థాలతో భూమిలోకి నీరు ఇంకని పరిస్థితి ఉంది. 5 మీటర్ల మేర పూడికను తొలగించి ప్రస్తుతం 1000 మిలియన్ లీటర్ల సామర్థ్యానికి పరిమితమైపోయిని ఫాక్స్ సాగర్ చెరువును 4 వేల మిలియన్ లీటర్లకు పెంచడమే లక్ష్యంగా పనులు జరుతున్నాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. పూడికను తొలగించడం ద్వారా భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుంది. చెరువు అభివృద్ధికి ముందు తర్వాత.. జాతీయ పర్యావరణ ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ (చీజుజు=x- చీఘ్ఱఅశీఱుశ్రీ జుఅజఱతీశీఅఎవతీఱుశ్రీ జుఅస్త్రఱఅవవతీఱఅస్త్ర =పంఱుతీఎష్ట్ర xఅర్ఱుబ్‌వ) ద్వారా చెరువు నీటితో పాటు.. పరిసరాల్లోని భూగర్భ జలాలను పరీక్షించనున్నామన్నారు. చెరువులోకి మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థ జలాలు నేరుగా చేరకుండా సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (తూ) ఏర్పాటు చేస్తామన్నారు. చెరువులోకి వరద నీరు చేరేలా చర్యలు తీసుకోవడంతో పాటు.. 2000లో వరదల సమయంలో ఎదురైన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరదనీటి నిర్వహణ వ్యవస్థను పటిష్ఠం చేస్తామని చెప్పారు. చెరువు కట్టను పటిష్ఠం చేయడమే కాకుండా.. చెరువు ఇన్‌లెట్లు, ఔట్ లెట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.

హెరిటేజ్ ను కాపాడుతాం..

1897లో నిజాం పాలకుల కాలంలో ఈ చెరువును నిర్మించారు. సాగునీటితో పాటు.. సికింద్రాబాద్ ప్రజలకు తాగు నీరు అందించేందుకు దీనిని నిర్మించినట్టు చరిత్ర చెబుతోంది. ఈ చెరువు నీరు నేరుగా హుస్సేన్‌సాగర్‌కు చేరేలా వరద కాలువలు కూడా ఉన్నాయి. ఈ చెరువు కట్టపై నిర్మించిన పురాతన రాతి పంప్‌హౌస్ ద్వారా తాగు నీటి సరఫరా ఉండేది. ఇప్పుడా రాతి పంప్ హౌస్ దెబ్బతినింది. వాటిని పునరుద్ధరించేందుకు యూరప్‌కు చెందిన నిపుణుల సహకారం తీసుకుంటాం. చెరువు చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. దాదాపు 500ల ఎకరాల పరిధిలో ఉన్న ఈ చెరువులో 150 ఎకరాల మేర ఆక్రమణలను గుర్తించామని.. వాటిని ఇప్పటికే చాలావరకు తొలగించామన్నారు. 2024 జులై 19 హైడ్రా ఏర్పడడానికి ముందు ఉన్న నివాస గృహాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించబోమని స్పష్టం చేశారు. అక్కడ కొన్ని లే ఔట్లున్నాయని.. ఎవరైనా ప్లాట్లు, భూములు కోల్పోతే వారికి నిబంధనల ప్రకారం టీడీఆర్ (ణ=) లభిస్తుందన్నారు. చెరువు ప్రధాన కట్ట, దాని పరిసర ప్రాంతాల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ బఫర్ జోన్‌ను పది మీటర్ల మేర పరిగణనలోకి తీసుకుంటామన్నారు. కట్ట దిగువన ఉన్న ఆలయాలు, ఇతర నిర్మాణాల విషయంలోనూ వరద ముప్పును దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కట్టకు ఆనుకొని ఉన్న ఆలయాలను మతపరమైన అంశాలతో సంబంధం లేకుండా పూర్తిగా పర్యావరణ పరిరక్షణ, ప్రజల భద్రత, జలవనరుల అభివృద్ధి లక్ష్యంగా చేపడుతున్నామని స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలం నాటికి నీటిని నిల్వ చేసుకునేలా పనులు చేపట్టి, ఏడాదిలోపు ఫాక్స్ సాగర్‌ను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

మడ్‌ఫోర్ట్ ప్రభుత్వ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్ నవంబర్ 13 జన తెలంగాణ

మడ్‌ఫోర్ట్‌లోని ప్రభుత్వ హైస్కూల్‌ను శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

ఎమ్మెల్యే స్పెషల్ బడ్జెట్(ాణఖీ) నిధుల నుంచి మంజూరైన రూ.50 లక్షల వ్యయంతో పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మంచినీటి ఆర్ఓ ప్లాంట్, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్‌లను పరిశీలించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. 8వ తరగతిలో టీచర్ పాఠం బోధిస్తున్న తీరును స్వయంగా పరిశీలించి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు నేడు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించే అవకాశం ఉందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, డాక్టర్లు, ఇంజనీర్లు, న్యాయవాదులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఎంపికయ్యే విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు వ్యాసరచన, క్రీడా, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని సూచించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు వచ్చే గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బహుమతులు ప్రదానం చేస్తామని ప్రకటించారు.

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేష్, సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీలత ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం కవిత, ఉపాధ్యాయులు ఇందిర, ప్రభాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ రంగంలో శుద్ధి చేసిన నీటి వినియోగానికి పెరుగుతున్న ఆదరణ

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి జలాల వినియోగానికి ముందుకొస్తున్న నిర్మాణ సంస్థలు
నవంబర్ 9 నుంచే శుద్ధి జలాల వినియోగానికి శ్రీకారం చుట్టిన వజ్రా వెస్ట్ సిటీ
నిర్మాణ పనుల్లో క్యూరింగ్, గార్డెనింగ్‌కు రోజుకు 90 వేల నుంచి 1.20 లక్షల లీటర్ల నీటి వినియోగం
కొకాపేట ఎస్టీపీ నుంచి రోజుకు 3 నుంచి 4 గ్రీన్ వాటర్ ట్యాంకర్ ట్రిప్పులు
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తొలి నిర్మాణ సంస్థగా ముందుకొచ్చిన వాసవి గ్రూప్
తాగునీటి సంరక్షణ, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగమే జలమండలి లక్ష్యం

హైదరాబాద్ నవంబర్ 13 జన తెలంగాణ

హైదరాబాద్ మహానగరంలో నిర్మాణ రంగంలో శుద్ధి చేసిన నీటి వినియోగానికి ఆదరణ పెరుగుతోంది. తాగునీరు, భూగర్భ జలాల వినియోగాన్ని తగ్గించేందుకు జలమండలి చేపట్టిన గ్రీన్ వాటర్ ట్యాంకర్ల కార్యక్రమానికి నిర్మాణ సంస్థల నుంచి సానుకూల స్పందన లభిస్తోంది. నిర్మాణ పనుల్లో కాంక్రీట్ క్యూరింగ్, గార్డెనింగ్ తదితర తాగేతర అవసరాలకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించేందుకు నిర్మాణ సంస్థలు ముందుకొస్తున్నాయి.

సైబారాబాద్ లో శుద్ధి జలాల వినియోగానికి ముందడుగు వేసిన వజ్రా వెస్ట్ సిటీ

నిర్మాణ రంగంలో శుద్ధి చేసిన నీటి వినియోగానికి వజ్రా వెస్ట్ సిటీ ముందడుగు వేసింది. నవంబర్ 9వ తేదీ నుంచే గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించడం ప్రారంభించింది. కొకాపేట మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ) నుంచి రోజుకు 90 నుంచి 120 కిలోలీటర్ల (90 వేల నుంచి 1.20 లక్షల లీటర్ల) నీటిని పొందుతోంది.

30,40 కిలోలీటర్ల సామర్థ్యం గల గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా రోజుకు 3 నుంచి 4 ట్రిప్పుల్లో నీటిని తరలిస్తున్నారు. ఈ నీటిని ప్రధానంగా నిర్మాణ పనుల్లో కాంక్రీట్ క్యూరింగ్‌తో పాటు గార్డెనింగ్ అవసరాలకు వినియోగిస్తున్నారు. తాగునీటికి ప్రత్యామ్నాయంగా శుద్ధి జలాలను వినియోగిస్తూ వజ్రా వెస్ట్ సిటీ ఇతర నిర్మాణ సంస్థలకు ఆదర్శంగా నిలుస్తోంది.

మల్కాజిగిరిలో తొలి అడుగు వేసిన వాసవి గ్రూప్:

మరోవైపు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలో నిర్మాణ పనులకు ఎస్టీపీ శుద్ధి జలాలను వినియోగించేందుకు వాసవి గ్రూప్ తొలి నిర్మాణ సంస్థగా ముందుకొచ్చింది. వాసవి ఆనంద నిలయం నిర్మాణ ప్రాజెక్టు వద్ద శుక్రవారం శుద్ధి చేసిన నీటి సరఫరాను ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ప్రారంభించారు.

నిర్మాణ రంగంలో తాగునీటికి ప్రత్యామ్నాయంగా శుద్ధి చేసిన నీటిని వినియోగించడం ద్వారా విలువైన తాగునీటి వనరులను సంరక్షించవచ్చని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఇతర నిర్మాణ సంస్థలు కూడా వాసవి గ్రూప్‌ను ఆదర్శంగా తీసుకుని శుద్ధి జలాల వినియోగానికి ముందుకు రావాలని సూచించారు.

తాగునీటి సంరక్షణకు నిర్మాణ సంస్థలు భాగస్వాములు కావాలి

హైదరాబాద్ మహానగరంలో రాబోయే వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సంరక్షణకు జలమండలి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని నిర్మాణాలు, గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్, ఇతర తాగేతర అవసరాలకు అందుబాటులోకి తీసుకొచ్చింది.

వజ్రా వెస్ట్ సిటీ, వాసవి గ్రూప్ వంటి నిర్మాణ సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు రావడం శుభపరిణామమని జలమండలి పేర్కొంది. నగరంలోని ఇతర నిర్మాణ సంస్థలు, రియల్ ఎస్టేట్ డెవలపర్లు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

ప్రతి ఒక్కరూ కనీసం 20 శాతం తాగునీటిని ఆదా చేయాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో నిర్మాణ రంగం కీలక భాగస్వామిగా నిలవాలని జలమండలి పిలుపునిస్తోంది.

ఇంటర్ రద్దు తెలంగాణ బిడ్డల కోసం కాదు,కార్పొరేట్ విద్యా వ్యాపారం కోసం సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డా.దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ

హైదరాబాద్ నవంబర్ 13 జన తెలంగాణ

మంత్రివర్గ నిర్ణయం లేదు, బిల్లు లేదు, చర్చ లేదు: ఒక్క సమీక్షా సమావేశంతో ఐదు దశాబ్దాల వ్యవస్థ రద్దు

అసలు లబ్ధిదారులు నారాయణ, శ్రీ చైతన్య వంటి కార్పొరేట్ సంస్థలే

నవంబర్ 11 ఆదేశాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్

ఎలాంటి సంప్రదింపులు, శాసనసభ చర్చ, చట్ట సవరణ లేకుండా కేవలం ఒక సమీక్షా సమావేశంలో ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను రద్దు చేసే నిర్ణయం తెలంగాణ బిడ్డల కోసం కాదని, కార్పొరేట్ విద్యాసంస్థల స్వార్థ ప్రయోజనాల కోసమేనని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్ ధ్వజమెత్తారు.

ఈ మేరకు ఆయన శుక్రవారం ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఎ. రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. నవంబర్ 11న ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో జరిగిన సమీక్షలో ఇచ్చిన ఆదేశాన్ని తక్షణమే నిలిపివేసి, ఈ అంశాన్ని శాసనసభ ముందు ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.

"మంత్రివర్గ నిర్ణయం లేదు. బిల్లు లేదు. సంప్రదింపులు లేవు. చర్చ లేదు. పది లక్షలకు పైగా విద్యార్థులు, సుమారు 1,750 జూనియర్ కళాశాలలు, వేలాది మంది అధ్యాపకుల భవిష్యత్తును ఒక సమీక్షా గదిలో తేల్చేశారు. ఇది తుగ్లక్ పాలనను తలపించే నిర్ణయం" అని శ్రవణ్ వ్యాఖ్యానించారు. 1968లో అప్పటి విద్యాశాఖ మంత్రి, మాజీ ప్రధాని పీ.వి. నరసింహారావు విశ్వవిద్యాలయాల వీసీలు, విద్యావేత్తలతో విస్తృతంగా చర్చించిన తర్వాతే ఇంటర్మీడియట్ వ్యవస్థను ప్రారంభించారని, అలాంటి వ్యవస్థను ఆరు దశాబ్దాల తర్వాత ఒక అధికారుల సమావేశంతో కూలదోయడం దారుణమని ఆయన అన్నారు.

అసలు లబ్ధిదారులు కార్పొరేట్ సంస్థలే ఇప్పటికే ఒకే గొడుగు కింద పాఠశాలలు, జూనియర్ కళాశాలలు నడుపుతున్న నారాయణ, శ్రీ చైతన్య వంటి కార్పొరేట్ సంస్థలే ఈ నిర్ణయంతో అసలైన లబ్ధిదారులని శ్రవణ్ ఆరోపించారు. ఇంటర్ రద్దుతో ఆ సంస్థలు తమ పాఠశాలలను 12వ తరగతి వరకు పొడిగించుకుని, 1 నుంచి 12వ తరగతి వరకు ప్రతి విద్యార్థిని తమ క్యాంపస్‌లలోనే బంధిస్తాయని, కేవలం ఇంటర్ నడిపే ప్రైవేట్ కళాశాలలు మూతపడి ఆ విద్యార్థులు కూడా కార్పొరేట్ వైపు నెట్టబడతారని హెచ్చరించారు. సీబీఎస్ఈ తరహా పాఠశాల ఆధారిత 11, 12 తరగతులు సామాన్య కుటుంబాలకు ఉన్నత మాధ్యమిక విద్యను మరింత భారంగా మారుస్తాయని అన్నారు.

ఈ సంస్థల్లో ఒకదాని వ్యవస్థాపకుడు పి.నారాయణ నేడు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో మంత్రి అని, చంద్రబాబుతో సీఎం రేవంత్‌కు ఉన్న సుదీర్ఘ అనుబంధం అందరికీ తెలిసిందేనని శ్రవణ్ గుర్తు చేశారు. ఈ విధానంతో లాభపడే తరహా పాఠశాలలను సీఎం కుటుంబ సభ్యులే కొత్తగా స్థాపిస్తున్నారని, వాటిలో పెట్టుబడులు పెడుతున్నారని బహిరంగంగా ఆరోపణలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. "ఈ నిర్ణయం తెలంగాణ బిడ్డల కోసం కాదు, కుటుంబ వ్యాపారం కోసం. విద్యాశాఖ మంత్రి కూడా అయిన ముఖ్యమంత్రి స్వయంగా పాల్పడిన స్పష్టమైన ప్రయోజనాల సంఘర్షణ ఇది" అని ఆయన మండిపడ్డారు.

ఐఐటీ వారసత్వానికే ఎసరు

దేశ జనాభాలో 3 శాతం కూడా లేని తెలంగాణ, జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 అర్హుల్లో 9.6 శాతం వాటాతో దేశంలో మూడో స్థానంలో నిలిచిందని, జేఈఈ మెయిన్ 100 పర్సంటైల్ జాబితాలో వరుసగా మూడేళ్లు అగ్రస్థానంలో ఉందని శ్రవణ్ గుర్తు చేశారు. ఈ విజయాలకు పునాది మన ఇంటర్మీడియట్ వ్యవస్థేనని, దాన్ని కూల్చితే తెలంగాణ బిడ్డలు గెలుచుకుంటున్న ఐఐటీ, ఎన్ఐటీ సీట్లను ఇతర రాష్ట్రాల విద్యార్థులు ఎగరేసుకుపోతారని ఆయన హెచ్చరించారు. "ఐదు దశాబ్దాలుగా నిర్మించుకున్న ప్రతిభావారసత్వాన్ని ఒక్క సమీక్షా సమావేశంలో విసిరిపారేస్తున్నారు" అని దుయ్యబట్టారు.

ఆరు నెలల్లోనే మాట తప్పిన సీఎం

మే 10న ఇంటర్ ప్రవేశాల షెడ్యూల్‌ను హఠాత్తుగా ఉపసంహరించుకున్నప్పుడు సీఎం మూడు హామీలు ఇచ్చారని శ్రవణ్ గుర్తు చేశారు: అన్ని పక్షాలతో సంప్రదింపులు, విద్యా విధాన కమిటీ అధ్యయనం, తుది నిర్ణయానికి ముందు శాసనసభలో చర్చ. ఆరు నెలలు గడిచినా వీటిలో ఒక్కటీ జరగలేదని, విద్యా కమిషన్ నివేదికను సభలో పెట్టకుండానే అందులోని ఒక్క రూపాయి ఖర్చు లేని రద్దు సిఫారసును మాత్రమే ఎంచుకున్నారని ఆయన విమర్శించారు. ప్రతి మండలంలో పబ్లిక్ స్కూళ్లు, 11, 12 తరగతులకు మధ్యాహ్న భోజనం, ఫీజుల నియంత్రణ చట్టం వంటి నిధులు అవసరమైన సిఫారసులను పక్కన పడేశారని ఆరోపించారు.

తప్పుడు లెక్కలతో తప్పుడు నిర్ణయం

10వ తరగతి తర్వాత 40 శాతం మంది చదువు మానేస్తున్నారన్న ప్రభుత్వ వాదన అవాస్తవమని శ్రవణ్ ఖండించారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ యూడైస్+ 2024-25 గణాంకాల ప్రకారం తెలంగాణలో 10 నుంచి 11వ తరగతికి 72.8 శాతం మంది వెళ్తున్నారని, బాలికలు కాదు బాలురే ఎక్కువగా చదువు మానేస్తున్నారని ఆయన వివరించారు. 2026-27లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 11వ తరగతి ప్రవేశాలు 14 శాతం పెరిగి 85,453కు చేరాయని, "ఇంటర్ కుప్పకూలలేదు, విస్తరిస్తోంది" అని స్పష్టం చేశారు.

బడ్జెట్లో మోసం, బడులకు తాళాలు

విద్యకు 15 శాతం బడ్జెట్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ 2026-27లో ఇచ్చింది 8.23 శాతం మాత్రమేనని, ఒక్క ఈ ఏడాదిలోనే లోటు రూ. 21,961 కోట్లని శ్రవణ్ లెక్కలతో సహా వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 97 శాతం ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు, పాఠశాలల్లో 19,017 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 18 కొత్త జూనియర్ కళాశాలలు ఒక్క మంజూరైన పోస్టు కూడా లేకుండానే మొదలయ్యాయని ఆయన వెల్లడించారు. 2025-26లోనే 1,441 ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని, విశ్వవిద్యాలయాలకు రూ. 500 కోట్లు కేటాయించి రూ. 5 కోట్లే విడుదల చేశారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 10,000 కోట్లు దాటాయని, గురుకుల టెండర్లలో రూ. 4,000 కోట్లకు పైగా అక్రమాల ఆరోపణలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. "పిచ్చోడి చేతిలో రాయిలా అనాలోచిత నిర్ణయాలు కొనసాగితే తెలంగాణ విద్యా వ్యవస్థ సర్వనాశనమవుతుంది" అని హెచ్చరించారు.

ఢిల్లీలో ఒక మాట, హైదరాబాద్‌లో మరో బాట

రాష్ట్రాలను సంప్రదించకుండా జాతీయ విద్యా విధానంతో మోదీ ప్రభుత్వం దేశంపై బుల్డోజర్ నడిపిందని సోనియా గాంధీ విమర్శించారని, కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆ విధానాన్ని తిరస్కరించిందని శ్రవణ్ గుర్తు చేశారు. "ఢిల్లీలో మీ పార్టీ ఖండించే బుల్డోజర్ పద్ధతినే హైదరాబాద్‌లో మీరు ఆచరిస్తున్నారు. ఇది ద్వంద్వ నీతికి పరాకాష్ఠ కాదా?" అని ఆయన ప్రశ్నించారు. దేశంలో ఏ విధానమూ చెప్పని విధంగా 5వ తరగతి పిల్లలను "సెకండరీ" విద్యార్థులుగా మార్చేసిన ఈ ప్రకటనకు సిలబస్ లేదు, పాఠ్యపుస్తకాల ప్రణాళిక లేదు, పరీక్షల ప్రణాళిక లేదని ఎద్దేవా చేశారు.

ఆదేశంతో చట్టాన్ని రద్దు చేయలేరు

ఇంటర్మీడియట్ విద్యా మండలి తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా చట్టం, 1971 కింద ఏర్పడిందని, ఆ చట్టాన్ని సవరించే అధికారం శాసనసభకు మాత్రమే ఉందని, పరిపాలనా ఆదేశంతో దాన్ని రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమని శ్రవణ్ స్పష్టం చేశారు. కేంద్ర పథకాల నిధుల షరతులే ఈ తొందరకు కారణమైతే ఆ విషయాన్ని ప్రజల ముందు బహిరంగపరచాలని, షరతులకు తలొగ్గి ఐదు దశాబ్దాల తెలంగాణ విద్యా వారసత్వాన్ని బలి ఇవ్వొద్దని ఆయన హితవు పలికారు.

బీఆర్ఎస్ ప్రధాన డిమాండ్లు

1. నవబర్ 11 ఆదేశాన్ని తక్షణమే నిలిపివేసి, చట్ట సవరణ జరిగే వరకు 2027-28 ప్రవేశాలు ప్రస్తుత వ్యవస్థలోనే జరుగుతాయని ప్రకటించాలి.
2. సీఎం, ఆయన కుటుంబ సభ్యులకు వాటా ఉన్న విద్యాసంస్థల వివరాలు, కార్పొరేట్ సంస్థలతో జరిగిన సమావేశాలు బహిర్గతం చేయాలన్నారు
3. విద్యా కమిషన్ నివేదికను సభ ముందుంచి, 2014 నుంచి ఇంటర్ విద్యపై శ్వేతపత్రం విడుదల చేయాలనీ పేర్కొన్నారు
4. ఉభయ సభల్లో చర్చ జరపాలి; ఏ బిల్లునైనా సెలెక్ట్ కమిటీకి పంపాలి; ఆర్డినెన్స్ దారిలో వెళ్లకూడదు.
5. విద్యావేత్తలు, రాజ్యాంగ నిపుణులు, ఉద్యోగ సంఘాలతో స్వతంత్ర నిపుణుల కమిటీ వేసి, దాని నివేదిక బహిరంగమైన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలి.
6. ఇంటర్ బోధన, బోధనేతర సిబ్బంది సీనియారిటీ, పదోన్నతులకు లిఖితపూర్వక రక్షణ కల్పించాలి; ఖాళీలన్నీ భర్తీ చేసి, కొత్త డీఏస్సీ ప్రకటించాలన్నారు
7. విద్యా కమిషన్ సిఫారసు చేసిన ఫీజుల నియంత్రణ చట్టాన్ని తక్షణమే తీసుకురావాలి; ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నీ చెల్లించాలి.
8. గురుకుల టెండర్లపై సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించి, జీవో 17ను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు

సంస్కరణ నెపంతో బలవంతంగా రుద్దే అనాలోచిత, స్వార్థపూరిత విధానాలపై ప్రతిఘటన తప్పదు. ఇంటర్మీడియట్ విద్య భవిష్యత్తును నిర్ణయించాల్సింది తెలంగాణ ప్రజలు ఎన్నుకున్న శాసనసభ; స్వార్థంతో మీరు, మీ చుట్టూ ఉన్న డూడూ బసవన్నల్లాంటి అధికారులు కాదు" అని డా. దాసోజు శ్రవణ్ సీఎం రేవంత్ రెడ్డికి ఘాటుగా హెచ్చరిక చేశారు.

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

ప్రాంతాల వారీగా ఉన్న వ్యత్యాసాలను తొలగించి, సమతుల్య అభివృద్ధి సాధించడమే తెలంగాణలో ప్రజా ప్రభుత్వ అసలైన లక్ష్యం
హైదరాబాద్‌లోని హైటెక్స్ (ఎఱుజుశ) వేదికగా 'వశ్రీుఅ-స్త్రుఱు' అభ్యుదయం ఆర్థిక న్యాయం, అంశంపై జరిగిన సదస్సులో పాల్గొన్న ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూర్ వెంకట్



హైదరాబాద్ నవంబర్ 13 జన తెలంగాణ

ఈ చర్చాగోష్ఠిలో డాక్టర్ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిని కేవలం రాజధానికే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను మరియు వర్గాలకు సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని అని అన్నారు

రాష్ట్ర అభివృద్ధి సమతౌల్యం కోసం తెలంగాణను జఖ=ఙు (కోర్ అర్బన్ - సేవా రంగం), ర్రాఖ=ఙు (పెరీ అర్బన్ - తయారీ రంగం), మరియు =ూా=ఙు (గ్రామీణ, వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థ) అనే మూడు జోన్లుగా విభజించి అభివృద్ధి చేస్తున్నారు.

అభివృద్ధి కేవలం రాజధాని నగరానికే పరిమితం కాకుండా రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.

- చిన్నారుల సందడితో కళకళలాడిన ఎక్సలెంట్ భాషా హైస్కూల్.
- విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు.

పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్డు నందుగల ఎక్సలెంట్ భాషా హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఆటపాటలు, కేరింతలు, ఉత్సాహభరిత కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎం.డి. యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ.. పిల్లలను అమితంగా ప్రేమించిన గొప్ప నాయకుడు జవహర్‌లాల్ నెహ్రూ అని, ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 14, 2026

పేద కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్..

నాంపల్లిలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

●వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించడంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవ



నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. వైద్య చికిత్సల కోసం అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద కుటుంబాలకు అందుతున్న ఆర్థిక సహాయం వారి వైద్య అవసరాలకు కొంత ఊరటనిస్తుందని ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడమే ప్రజాప్రతినిధుల బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెద్దిరెడ్డి రాజు సంజీవరెడ్డి నాంపల్లి టౌన్ ఉపసర్పంచ్ పానుగంటి నిర్మల వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మేకల రమేష్ మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి మాజీ ఉపసర్పంచ్ సంఘం గణేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేతల కొండల్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఉపసర్పంచులు మహిళా నాయకురాళ్లు బిరుదోజు యాదమ్మ అరుణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రెస్ మిత్రులు యూత్ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా కార్యకర్తలు కామిశెట్టి యాదయ్య ఛత్రపతి గాదెపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు

ఈ నెల 16న ప్రత్యేక పిల్లల ప్రజావాణి నిర్వహణ,

●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,



తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 16వ తేదీన (సాధారణ ప్రజావాణితో పాటు) ప్రత్యేకంగా "పిల్లల ప్రజావాణి" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక పిల్లల ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బాలలకు సంబంధించిన వ్యక్తిగత, సామాజిక సమస్యలు, ఇబ్బందులు, ఇతర ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని జిల్లాలోని బాలబాలికలు, వారి తల్లిదండ్రులు, సంరక్షకులు సద్వినియోగం చేసుకొని, పిల్లలకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులను ప్రజావాణి కార్యక్రమంలో తెలియజేయవచ్చని వివరించారు.

వేయి స్తంభాల దేవాలయంలో వైభవంగా నాగుల చవితి వేడుకలు

●వేలాదిగా తరలివచ్చిన భక్తులు.. నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు



చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో కార్తీక శుద్ధ చవితి సందర్భంగా నాగుల చవితి వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30 గంటలకు సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఉత్తిష్ట గణపతికి నవరసాభిషేకం, రుద్రేశ్వర స్వామికి రుద్రాభిషేకం, సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాగుల చవితి విశిష్టతను అర్చకులు వివరిస్తూ.. సంతాన సౌభాగ్యం, కుటుంబ శ్రేయస్సు, అష్టైశ్వర్యాలు కలగాలని నాగేంద్రుడిని పూజించడం అనాదిగా వస్తున్న సంప్రదాయమని తెలిపారు. ప్రకృతిలో పాములు పంటలకు హాని చేసే క్రిమికీటకాలను నియంత్రిస్తూ పర్యావరణ సమతుల్యతకు తోడ్పడతాయని పేర్కొన్నారు. చెట్లు, పుట్టలు, పర్వతాలు, నదులను దైవ స్వరూపాలుగా భావించి పూజించడం భారతీయ సంస్కృతిలో భాగమని వివరించారు.నాగుల చవితి సందర్భంగా వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చి ఆంజనేయస్వామి, నాగేంద్రస్వామి సన్నిధుల్లో కార్తీక దీపాలు వెలిగించారు.పుట్టల్లో పాలు పోసి నాగేంద్రుడిని భక్తిశ్రద్ధలతో పూజించారు.చెలిమిడి, బెల్లం, నువ్వుల ఉండలు, అరటిపండ్లను నైవేద్యంగా సమర్పించి పుట్టమట్టిని పుట్టబంగారంగా స్వీకరించారు. పలువురు మహిళలు తమ ఇళ్లలో పిండితో నాగరూపాలను తయారుచేసి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు మణికంఠ శర్మ, అర్చకులు దత్తకుమార్ శర్మ, ప్రణవ్, శ్రవణ్, కాశీ లింగాచారి నిర్వహించారు.ఆలయ సిబ్బంది మధుకర్, రామకృష్ణ, రజిత సేవలు అందించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి,

●రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





భారతదేశంలోనే తొలిసారిగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక సామాజిక భద్రతా పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో పథకం అమలు, కార్యాచరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు కుల, ప్రాంత, వర్గ భేదాలకు అతీతంగా 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసు కలిగిన కుటుంబ పెద్దకు ఈ పథకం వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కుటుంబ పెద్దకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, గ్రామాలలో ఒకేసారి ఈ పథకాన్ని ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పథకాన్ని అధికారికంగా ప్రారంభించడం జరుగుతుందని, ఈ పథకం అమలులో జిల్లా కలెక్టర్లు పూర్తి నిబద్ధతతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రామాలలో అవసరమైన కేంద్రాలను ఏర్పాటు చేసి, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 19 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించి, దరఖాస్తు ఫారాలు పంపిణీ చేయడంతో పాటు కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను సక్రమంగా సేకరించాలని ఆదేశించారు. ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో ఈ పథకం అమలు చేయనున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, కుటుంబ సభ్యుల వివరాల సేకరణలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పథకానికి అర్హత పొందాలంటే సంబంధిత కుటుంబం తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారై ఉండాలని తెలిపారు. పథకం విధివిధానాలు, దరఖాస్తు ప్రక్రియ, అమలు తీరు గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని, క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు జిల్లాలో అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా ప్రణాళిక అధికారి పాపయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

నాగుల చవితి ప్రత్యేక పూజలు.



నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పినపాక మండల వ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచే మహిళా భక్తులు, కుటుంబ సభ్యులు నాగేంద్ర స్వామి పుట్టల వద్దకు చేరుకొని పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. నాగుల చవితి సందర్భంగా పుట్టలకు పాలు పోసి, పసుపు, కుంకుమ, పూలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తితో మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా పినపాక ప్రధాన కూడలిలోని ఆవరణలో ఉన్న పుట్టల వద్ద తెల్లవారుజాము నుంచే మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పినపాక సర్పంచ్ అరిగేల అలివేలు గ్రామంలోని మహిళలకు నాగుల చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ నాగదేవతల ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం సుఖ సంతోషాలు వెల్లివిరయాలని, సమాజమంతా సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ వేడుకల్లో గ్రామ మహిళలు , భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

రైల్వే బోర్డు సభ్యుడిగా ఎన్నికైన మేకల రాములు యాదవ్‌కు ఘన అభినందనలు



జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ రైల్వే బోర్డు సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా పలువురు యాదవ సంఘం నాయకులు ప్రజాప్రతినిధులు బీజేపీ నాయకులు ఆయనను కలిసి ఘనంగా అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మేకల రాములు యాదవ్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రైల్వే బోర్డు సభ్యుడిగా ఎన్నిక కావడం యాదవ సామాజిక వర్గానికి గర్వకారణమని ఈ బాధ్యత ద్వారా ప్రజలకు ముఖ్యంగా వెనుకబడిన వర్గాలకు మరింత సేవ చేసే అవకాశం లభించిందని నాయకులు పేర్కొన్నారు.

సామాజిక న్యాయం బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న మేకల రాములు యాదవ్‌కు ఈ పదవి మరింత బాధ్యతను పెంచుతుందని రైల్వే రంగంలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మేకల వెంకటేష్ నల్లగొండ జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు మునుగోడు మండల యాదవ సంఘం అధ్యక్షుడు నాంపల్లి మండల అధ్యక్షుడు జక్కుల రాజు యాదవ్ హస్తినాపురం బీజేపీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు కాటం నర్సింహ గౌడ్ తదితరులు పాల్గొని మేకల రాములు యాదవ్‌కు అభినందనలు తెలిపారు

బాలల సంక్షేమానికి ప్రాధాన్యత : ఎంపీడీఓ సంకీర్త్.



నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామపంచాయతీల్లో నిర్వహించనున్న ప్రత్యేక గ్రామసభల ఏర్పాట్లపై పినపాక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో సంకీర్త్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామసభల నిర్వహణపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా గ్రామాల్లో బాలల హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం, సంక్షేమం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించేలా ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని సూచించారు.బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాభివృద్ధిలో బాలల సంక్షేమానికి ప్రాధాన్యత కల్పించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఏపీవో వీరభద్రస్వామి, వెటర్నరీ వైద్యురాలు ఉజ్వల, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల చదువుకు పెద్దన్నగా ముదిరాజ్ ప్రగతి భవన్ ట్రస్ట్

●నలుగురు అభ్యర్థులకు ఆర్థిక సాయం అందజేత..

విద్యాభివృద్ధికి విశేష ప్రోత్సాహం



సామాజిక బాధ్యతను గుర్తిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఉన్నత విద్యకు తోడ్పాటునందించడమే లక్ష్యంగా ముదిరాజ్ ప్రగతి భవన్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు అనుకూలించక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు అండగా నిలుస్తూ వారి ఆశయాలకు బలాన్నిస్తోంది.

ఈ నేపథ్యంలో శుక్రవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ కోర్సుల్లో విద్యను అభ్యసిస్తున్న ముగ్గురు విద్యార్థులతో పాటు జీవనోపాధి అవసరమైన మరో మహిళకు ఆర్థిక సహాయం అందజేశారు.

మహబూబ్‌నగర్‌కు చెందిన ఎం. జ్యోతి ముదిరాజ్ వ్యవసాయ విద్యలో, సి. ప్రియాంక హోమియోపతి వైద్య విద్యలో, ఖమ్మంకు చెందిన బొడిగం సాయి వరుణ్ ఎంబీబీఎస్ విద్యలో కొనసాగుతున్నారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లా దర్పల్లికి చెందిన బి. రాధకు జీవనోపాధి కోసం సహాయం అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు ఆర్థిక సమస్యల కారణంగా తమ లక్ష్యాలను వదులుకోకూడదని, సమాజంలోని దాతలు, సేవా సంస్థలు ముందుకొచ్చి పేద విద్యార్థులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. విద్యకు అందించే సహాయం ఒక వ్యక్తి భవిష్యత్తును మాత్రమే కాకుండా కుటుంబం, సమాజ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ నీలా రాములు ముదిరాజ్, కోశాధికారి ఎన్. కోడిమెల హనుమంతరావు, ట్రస్ట్ సభ్యులు, ముదిరాజ్ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

దావూద్‌ఖాన్‌గూడ, బడంగ్‌పేట్ 33/11 కేవీ సబ్‌స్టేషన్లు సాంకేతికంగా ఛార్జ్

హైదరాబాద్, నవంబర్ 13, జన తెలంగాణ



సరూర్‌నగర్ పరిధిలోని దావూద్‌ఖాన్‌గూడ, బడంగ్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లను ఈరోజు ఎ+ప్రాణజూ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఆ ఐటీ) శ్రీ వి. శివాజీ గారి సమక్షంలో సాంకేతికంగా ఛార్జ్ చేశారు.

ఈ సబ్‌స్టేషన్లు అందుబాటులోకి రావడంతో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా సామర్థ్యం మరింత మెరుగుపడటంతో పాటు, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరాకు దోహదపడనున్నాయి.

ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ జోన్ చీఫ్ ఇంజనీర్ గోపయ్య, మాస్టర్ ప్లాన్ చీఫ్ ఇంజనీర్ లీలావతి, ఆపరేషన్ ఎస్ఈ లక్ష్మీనారాయణ, మాస్టర్ ప్లాన్/ఆర్ఆర్ ఎస్ఈ వెంకటరమణ, ఈసీజీహెచ్ డీఈ దేవ్ కుమార్, మాస్టర్ ప్లాన్ ఏడీఈ నాగిని, మాస్టర్ ప్లాన్ ఏఈ ప్రసన్న భారతి తదితర అధికారులు పాల్గొన్నారు.

దావూద్‌ఖాన్‌గూడ, బడంగ్‌పేట్ 33/11 కేవీ సబ్‌స్టేషన్లు సాంకేతికంగా ఛార్జ్

సరూర్‌నగర్ పరిధిలోని దావూద్‌ఖాన్‌గూడ, బడంగ్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లను ఈరోజు ఎ+ప్రాణజూ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఆ ఐటీ) శ్రీ వి. శివాజీ గారి సమక్షంలో సాంకేతికంగా ఛార్జ్ చేశారు.

ఈ సబ్‌స్టేషన్లు అందుబాటులోకి రావడంతో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా సామర్థ్యం మరింత మెరుగుపడటంతో పాటు, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరాకు దోహదపడనున్నాయి.

ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ జోన్ చీఫ్ ఇంజనీర్ గోపయ్య, మాస్టర్ ప్లాన్ చీఫ్ ఇంజనీర్ లీలావతి, ఆపరేషన్ ఎస్ఈ లక్ష్మీనారాయణ, మాస్టర్ ప్లాన్/ఆర్ఆర్ ఎస్ఈ వెంకటరమణ, ఈసీజీహెచ్ డీఈ దేవ్ కుమార్, మాస్టర్ ప్లాన్ ఏడీఈ నాగిని, మాస్టర్ ప్లాన్ ఏఈ ప్రసన్న భారతి తదితర అధికారులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

బాలల సమస్యలపై ప్రత్యేక గ్రామ సభ

•దేవత్‌పల్లిలో బాలల స్నేహపూర్వక గ్రామ సభ

దేవత్‌పల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బాలల స్నేహపూర్వక గ్రామపంచాయతీ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామ సభ నిర్వహించనున్నారు. గ్రామంలోని బాలల సమస్యలు వారి అవసరాలు భవిష్యత్ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించేందుకు ఈ గ్రామ సభను ఏర్పాటు చేశారు.

నవంబర్ 14, 2026 శనివారం ఉదయం 9 గంటలకు దేవత్‌పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఈ ప్రత్యేక గ్రామ సభ నిర్వహించనున్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ముదిగొండ యేసు అధ్యక్షతన గ్రామ సభ జరగనుంది.



బాలల సమస్యలు--అవసరాలపై సమగ్ర చర్చ

గ్రామ సభలో ముఖ్యంగా బాలల విద్య ఆరోగ్యం భద్రత పోషకాహారం పారిశుద్ధ్యం తాగునీరు మౌలిక వసతులు పాఠశాల పరిసరాల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించనున్నారు. బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు ప్రజాప్రతినిధులు తల్లిదండ్రులు గ్రామ ప్రజలతో కలిసి ప్రణాళిక రూపొందించనున్నారు.

బాలలకు పాఠశాలలో గ్రామంలో సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంతో పాటు వారి విద్యాభివృద్ధికి అవసరమైన వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టే అంశాలపై కూడా చర్చించనున్నారు.

బాలల అభిప్రాయాలకు ప్రాధాన్యం

బాలల సమస్యలను కేవలం పెద్దల దృష్టితో కాకుండా బాలల అవసరాలు అభిప్రాయాలు వారి భవిష్యత్ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని పరిష్కార మార్గాలను రూపొందించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు తెలిపారు. బాలల హక్కులు భద్రత విద్య ఆరోగ్యంపై గ్రామస్థాయిలో అవగాహన పెంపొందించేందుకు ఈ గ్రామ సభ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే బాలల అభివృద్ధి

ఈ గ్రామ సభకు గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామస్థాయి అధికారులు ఉపసర్పంచ్ వార్డు సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు తల్లిదండ్రులు విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు హాజరై తమ సూచనలు అభిప్రాయాలను తెలియజేయాలని గ్రామపంచాయతీ కోరింది.

గ్రామంలోని బాలల సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం చూపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.బాలల కోసం చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు తమ సూచనలు అందిస్తే వాటిని గ్రామ అభివృద్ధి ప్రణాళికలో పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

బాలల అభివృద్ధే గ్రామ అభివృద్ధికి పునాది

బాలల అభివృద్ధే గ్రామ అభివృద్ధికి పునాదిఅనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ బాలల స్నేహపూర్వక గ్రామ సభను గ్రామ ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.బాలల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ గ్రామ సభకు హాజరై తమ సూచనలు అభిప్రాయాలను తెలియజేయాలని గ్రామపంచాయతీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

బాలలకు మెరుగైన విద్య ఆరోగ్యం భద్రతతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించి వారు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎదిగేలా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. గ్రామంలోని ప్రతి కుటుంబం తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు యువత బాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు

సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి :- ఆర్టీఐ ఆక్టివిస్ట్ శ్రీకాంత్ గుప్తా

రాష్ట్రంలో అని జిల్లాలలో ఆర్‌టిఐ జిల్లా మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి

రైట్ టు ఇన్ఫర్మేషన్ ఆక్టివిస్ట్ శ్రీకాంత్ గుప్తా ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005 బలోపేతం కొరకు శ్రీకాంత్ గుప్తా మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం జిల్లా మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో (గ్రామపంచాయతీ స్థాయి రాష్ట్ర స్థాయి వరకు) సమాచార బోర్డులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే సమాచార హక్కు చట్టం సెక్షన్ 4(1)(బి) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని, సెక్షన్ 26 అనేది చాలా కీలకమైనది.ఇది ప్రజలకు సమాచార హక్కుపై అవగాహన కల్పించడానికి మరియు ఈ చట్టాన్ని సమర్థవంతగా అమలు చేయడానికి ప్రభుత్వాలు చేపట్టవాల్సిన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారులు, కార్యకర్తల రక్షణకు సంబంధించిన మెమో నం. 33086ను సమర్థవంతంగా అమలు చేయాలని విన్నవించారు. దరఖాస్తుదారుల వివరాలు బహిర్గతం కాకుండా చూడాలని, వారికి చట్టప్రకారం గడువులోపు సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో నిర్వహించే ఆర్‌టిఐ కార్యక్రమాల్లో సొసైటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. శ్రీకాంత్ గుప్తా ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో నిరంతరం ఆర్‌టిఐ చట్టం అమలుకు కృషి చేస్తాడని తెలిపారు. తమ ఆధ్వర్యంలో ప్రజలకు సమాచార హక్కు చట్టంపై, భారత రాజ్యాంగ పీఠిక, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ, రోడ్ సేఫ్టీ, ప్లాస్టిక్ నివారణ పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమాలు , చేపడుతున్నట్లుగా సంక్షిప్తంగా చెప్పాలంటే సెక్షన్ 26 అనేది ¬×(ఆర్టీఐ), చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి ప్రభుత్వానికి అప్పగించిన ఒక్క బాధ్యత అని శ్రీకాంత్ గుప్తా చెప్పినారు



బాలల దినోత్సవ వేడుకల్లో వినూత్న కార్యక్రమం.





- విద్యార్థులే ఉపాధ్యాయులుగా.. పాఠశాల నిర్వహణ.

బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా పినపాక మండలం, జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి పాఠశాల నిర్వహణ బాధ్యతలను చేపట్టారు.విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలు పోషిస్తూ తరగతి గదుల్లో పాఠాలు బోధించడం, విద్యార్థుల హాజరు నమోదు చేయడం, తరగతి గదుల్లో క్రమశిక్షణను పర్యవేక్షించడం వంటి బాధ్యతలను నిర్వహించారు. ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి పాఠాలు బోధించడం విద్యార్థులకు సరికొత్త అనుభూతిని అందించింది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, సమయపాలన, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం పెంపొందుతాయని ఉపాధ్యాయులు తెలిపారు.చదువుతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.నేటి విద్యార్థులే రేపటి ఉపాధ్యాయులు, నాయకులు, బాధ్యతాయుత పౌరులనే సందేశంతో బాలల దినోత్సవ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు .

రబీ సీజన్ ప్రణాళిక, విద్య, భూసేకరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి,

•రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు,

రాబోయే రబీ సీజన్ ప్రణాళిక, విద్య, భూసేకరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అటవీ, వ్యవసాయ శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాబోయే రబీ సీజన్‌కు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టాలని, రైతులకు అవసరమైన సాగునీటి సదుపాయాలు కల్పించేందుకు సూక్ష్మ సేద్యం, ఉద్యానవన శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించాలని, కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాయితీ విత్తనాల పంపిణీ, పంటల మార్పిడి, సూక్ష్మ సేద్య పరికరాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును నిరంతరం పర్యవేక్షించాలని, సగటున రాష్ట్రస్థాయిలో విద్యార్థుల హాజరు 73.74 శాతం ఉండగా, జిల్లా స్థాయిలో 72.21 శాతంగా ఉందని, ఉపాధ్యాయుల హాజరు రాష్ట్ర స్థాయిలో 87.06 శాతం, జిల్లా స్థాయిలో 88.05 శాతంగా నమోదు అయిందని తెలిపారు. ఉపాధ్యాయుల హాజరుకు అనుగుణంగా విద్యార్థుల హాజరు పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలు మెరుగుపడేందుకు డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ల వినియోగాన్ని





పెంచాలని, మరిన్ని పాఠశాలలు, విద్యార్థులను వాటిలో భాగస్వాములను చేయాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, గురుకుల విద్యాసంస్థలు, ఇతర విద్యాసంస్థలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శించి విద్యార్థుల హాజరు, విద్యాబోధన, మౌలిక సదుపాయాలను పరిశీలించాలని సూచించారు. సమగ్ర శిక్షా పథకం క్రింద చేపట్టిన సివిల్ పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో ప్రవేశాల లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 96 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో 11 వేల 520 సీట్లకు గాను 7 వేల 107 ప్రవేశాలు నమోదుతో సుమారు 61.69 శాతం సీట్లు భర్తీ అయ్యాయని, సీట్ల భర్తీపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. డిగ్రీ కళాశాలలలో ఎఫ్.ఆర్.ఎస్. విధానంపై దృష్టి సారించాలని తెలిపారు.

వీధి కుక్కల నియంత్రణకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను, ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీల ద్వారా ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని సూచించారు.

జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ పరిధిలో చేపడుతున్న భూసేకరణ పనుల పురోగతిని సమీక్షించారు. భూసేకరణకు సంబంధించి అవార్డు జారీ, పరిహారం పంపిణీ, భూముల స్వాధీనం మధ్య ఉన్న వ్యత్యాసాలను తగ్గించాలని తెలిపారు. అవార్డు జారీ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు అర్హులైన భూయజమానులకు పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని, భూసేకరణ ప్రక్రియను నిర్దిష్ట లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని తెలిపారు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రబీ సాగుకు సంబంధించి రైతులకు తక్కువ నీటి అవసరం ఉండే ప్రత్యామ్నాయ పంటల సాగుతో పాటు రాయితీ విత్తనాల పంపిణీపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలను అధికారుల సమన్వయంతో క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు నాణ్యమైన విద్యాబోధన జరిగేలా, ప్రభుత్వ విద్య సంస్థలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గంగారం కేజీబీవీ లో ఘనంగా బాలల దినోత్సవం



భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారి జయంతిని పురస్కరించుకొని నవంబర్ 14న బాలల దినోత్సవ వేడుకలను కేజీబీవీ లో ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ మహబూబాబాద్ బ్రాంచ్ మేనేజర్ మందాడి ఉపేందర్ రెడ్డి.ఫీల్డ్ ఆఫీసర్ మెంతిని సురేష్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వి సుజాత. ఉపాధ్యాయులు తెలుగు పద్మ మేడం. ఉపాధ్యాయులు కలసి పాఠశాలలో 60 మంది విద్యార్థులకు డ్రాయింగ్ చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా వారిలో 30 మంది విద్యార్థినిలు ప్రథమ ద్వితీయ తృతీయ కన్సోలేషన్ విజేతలుగా నిలిచారు. వీరికి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ వివిధ రకాల బహుమతులు అందజేశారు. విద్యార్థులలో చిత్రలేఖనం పట్ల ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సహకరించిన ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఈ సందర్భంగా మేనేజర్ మందాడి ఉపేందర్ రెడ్డికి.ఫీల్డ్ ఆఫీసర్ మెంతిని సురేష్ లకు షాలువ కప్పి పూలబోకే అందించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎతివేతకు నవంబర్ 15 నుంచి రిలే దీక్షలు

-ఉద్యమానికి మద్దతుగా ఎమ్మెల్యే మల్లారెడ్డి, మహేందర్ రెడ్డికి జేఏసీ వినతి



జవహర్ నగర్ డంపింగ్ యార్డును శాశ్వతంగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 15 నుంచి జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరసన దీక్షలు చేపట్టనున్నట్లు పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఆయన తనయుడు మహేందర్ రెడ్డికి వినతిపత్రాలు అందజేసి ఉద్యమానికి మద్దతు కోరారు.

ఈ సందర్భంగా షేక్ షావలి మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు కారణంగా జవహర్ నగర్, దమ్మాయిగూడ, కాప్రా, కీసర, శామీర్‌పేట, ఘట్‌కేసర్, యాప్రాల్ తదితర ప్రాంతాల ప్రజలు దుర్వాసన, భూగర్భ జలాల కాలుష్యం, అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి ప్రజలు విజ్ఞప్తులు చేస్తున్నా ప్రభుత్వాలు సమస్యను పరిష్కరించడం లేదని విమర్శించారు. డంపింగ్ యార్డును శాశ్వతంగా తొలగించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే మల్లారెడ్డి శాసనసభలో ఈ సమస్యను లేవనెత్తి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని



కోరినట్లు తెలిపారు. అలాగే ఎంపీ ఈటల రాజేందర్, కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్‌లను త్వరలో కలిసి వినతిపత్రాలు అందజేసి మద్దతు కోరనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం సమస్య పరిష్కారానికి చొరవ చూపకపోతే రాజీనామా చేసి ఉద్యమానికి అండగా నిలుస్తామని ఎమ్మెల్యే మల్లారెడ్డి తెలిపినట్లు పేర్కొన్నారు. జేఏసీ పోరాట కమిటీ కో-కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించేందుకు అంగీకరించిన బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: జేఏసీ కోశాధికారి, ఐఎఫ్‌టీయూ శివబాబు, కో-కన్వీనర్లు ఆలూరి రాజశేఖర్, మాజీ కార్పొరేటర్ పల్లపు రవి, వి. ప్రవీణ్, డి. జాన్, వై. మల్లేష్, జయ తదితరులు పాల్గొన్నారు.

గడ్డిగూడెంలో ఐటీసీ దాన్ ఫౌండేషన్ అవగాహన కార్యక్రమం.



నీటి వనరులను సంరక్షించుకోవడం ద్వారా భవిష్యత్తులో నీటి కొరతను ఐటీసీ దాన్ ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. పినపాక మండలం, పోట్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం నీటి సంరక్షణపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

సర్పంచ్ మద్దెల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పినపాకకు చెందిన ఇంజనీర్ ఎస్.కె. ముఖీద్, ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెరువుల్లో పూడికతీత పనుల ప్రాధాన్యత, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే పద్ధతులు, నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరంపై వివరించారు. ప్రతి గ్రామంలో నీటి వనరులను కాపాడుకోవడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని సూచించారు.అలాగే ప్రతి ఒక్కరూ బీమా సౌకర్యాన్ని పొందడం ద్వారా కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని అవగాహన కల్పించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 20 కాంపౌండ్ల పనులు పూర్తి చేసినట్లు ఇంజనీర్ ఎస్.కె. ముఖీద్ వెల్లడించారు. నీటి సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమాలకు గ్రామస్తులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సందీప్, పోట్లపల్లి, గడ్డిగూడెం, చిన్నరాజుపేట గ్రామాలకు చెందిన రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 14, 2026

ఎవరైనా.. నాలాగ నిన్ను చూశారా!



'హైందవ' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు బెల్లంకొండ సాయి శ్రీనివాస్. ఆయన హీరోగా నటించిన ఈ సినిమాని లుధీర్ బైరెడ్డి తెరకెక్కించారు. మహేశ్ చందు నిర్మించారు. సంయుక్త కథానాయిక. మహేశ్ మంజ్రేకర్, జేడీ చక్రవర్తి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 27న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం ఈ చిత్ర గీతాన్ని విడుదల చేశారు. "ఎవరైనా ఎవరైనా.. నాలాగ నిన్ను చూశారా" అంటూ సాగిన ఈ రొమాంటిక్ పాటకు సామ్ సీఎస్ స్వరాలు సమకూర్చగా.. కిట్టు విస్సాప్రగడ సాహిత్యమందించారు. కపిల్ కపిలన్, శ్వేతా మోహన్ ఆలపించారు.

మానవ ప్రవర్తనలోని విభిన్న కోణాలతో... 'ఆల్కహాల్'



అల్లరి నరేశ్ కథానాయకుడిగా మెహర్ తేజ్ తెరకెక్కించిన చిత్రం 'ఆల్కహాల్'. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. రుహానీ శర్మ కథానాయిక. నిహారిక ఎన్.ఎం, సత్య, గిరీశ్ కులకర్ణి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాని డిసెంబరు 18న విడుదల చేయనున్నట్లు గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు. "మానవ ప్రవర్తనలోని విభిన్న కోణాలు, నేర ప్రవృత్తి లాంటి అంశాల్ని స్పృశిస్తూ ఓ ఆసక్తికరమైన కథాంశంతో ఈ సినిమా రూపొందింది" అని చిత్ర వర్గాలు తెలిపాయి.

ఆ సమయంలో కన్నీళ్లు ఆగలేదు: సాయిపల్లవి

ఇటీవల విడుదలైన 'రామాయణ'లో సీతగా కనిపించారు నటి సాయిపల్లవి . ఆ సినిమా షూటింగ్ సమయంలో ఎదురైన ఓ భావోద్వేగ అనుభవాన్ని తాజాగా గుర్తుచేసుకున్నారు. ఓ సన్నివేశం పూర్తయిన తర్వాత తన డైలాగ్ కోచ్ వచ్చి తన పాదాలకు నమస్కరించారని.. దీంతో తాను కన్నీళ్లు పెట్టుకున్నట్లు వెల్లడించారు. "నా డైలాగ్ కోచ్ చేసిన పనికి నేను ఆశ్చర్యపోయాను. ఆమెకు నేను సాయిపల్లవినని తెలుసు. కానీ ఆమె ప్రతిరోజూ పూజించే ఓ పాత్రలో నన్ను చూసినప్పుడు ఎమోషనల్ అయింది. ఎదుట ఉన్నది ఆ పాత్రలో నటించిన నేను అని ఆమె అనుకోలేదు. ఆ పాత్రపై ప్రేమను మాత్రమే చూపించాలనుకుంది" అని సాయిపల్లవి తెలిపారు. ఆ ఘటన తర్వాత తనకు కన్నీళ్లు ఆగలేదని సాయిపల్లవి తెలిపారు. "మీరు అసలు ఏం చేస్తున్నారు?' అని అడిగాను. ఆ క్షణమే ఆ పాత్ర ఎంతోమంది మనసులకు హత్తుకుంటుందని నాకు అర్థమైంది. ఇంతటి ప్రేమను పొందడం నా అదృష్టం" అని సాయిపల్లవి చెప్పారు. ఇప్పటి వరకూ రామాయణ రూ.1000కోట్లకు పైగా వసూళ్లు చేసింది.



వాళ్ల కోసమే 'రియాలిటీ' చేశా: కిరణ్ అబ్బవరం



ఈ క్రిస్మస్‌కి 'రియాలిటీ' చిత్రంతో బాక్సాఫీస్ బరిలో సందడి చేయనున్నారు కిరణ్ అబ్బవరం. ఆయన హీరోగా నటిస్తూ.. స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నఈ సినిమాని సుధాకర్ చాగంటి నిర్మిస్తున్నారు. దేవికా భట్ కథానాయిక. శరత్ కుమార్, సాయికుమార్ తదితరులు కీలక పాత్రధారులు. ఈ చిత్రం డిసెంబరు 25న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ సినిమాలోని "రుత్తూ.." గీతాన్ని గురువారం హైదరాబాద్‌లో విడుదల చేశారు.ఈ సందర్భంగా హీరో, దర్శకుడు కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ.. "నేను ఎక్కడికి వెళ్లినా సరే కోరుకున్న దానికన్నా ఎక్కువ ప్రేమాభిమానాలు దొరుకుతున్నాయి. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు నుంచి చాలా ప్రేమ, ఆదరణ లభించింది. అందుకే వాళ్ల కోసం ఓ మంచి ఫ్యామిలీ కథ చేయాలనిపించి ఈ కథ రాసుకున్నా. ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. అందరూ హ్యాపీగా థియేటర్లకి వెళ్లండి. కచ్చితంగా ఆద్యంతం ఎంజాయ్ చేస్తారు" అన్నారు. "మంచి కుటుంబ విలువలతో కూడిన కథ ఇది. 53రోజుల్లో చిత్రీకరణ పూర్తి చేశాం" అన్నారు నిర్మాత సుధాకర్ చాగంటి. ఈ కార్యక్రమంలో దేవిక, పూర్ణాచారి, సనారే, విశ్వాస్ డానియల్ తదితరులు పాల్గొన్నారు.



'రామాయణం' వెయ్యి కోట్లు కలెక్ట్ చేసి కొత్త బెంచ్‌మార్క్ క్రియేట్ చేసింది.

'రామాయణం' వెయ్యి కోట్లు కలెక్ట్ చేసి కొత్త బెంచ్‌మార్క్ క్రియేట్ చేసింది. సూర్య గారి 'సీన్' కూడా అద్భుతమైన విజయాన్ని అందుకుని ఆయన కెరీర్‌లోనే హయ్యెస్ట్ రెవెన్యూ సాధిస్తోంది. ఈ రెండు సినిమాలను తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయడం ఆనందంగా ఉంది. ఇంత గొప్ప సక్సెస్‌ను అందించిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. ఈ రెండు విజయాలు మాకు డబుల్ ఎనర్జీని ఇచ్చాయి: ప్రముఖ నిర్మాత దిల్ రాజు

జన తెలంగాణ సినిమా

భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణం'కు దేశవ్యాప్తంగా అద్భుతమైన స్పందన లభిస్తోంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో నమిత్ మల్హోత్రా నిర్మించిన ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్, యశ్, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించారు. గ్రాండ్ విజువల్స్, నటీనటుల పెర్ఫార్మెన్స్‌లు, అత్యున్నత సాంకేతిక విలువలపై ప్రశంసలు కురుస్తున్నాయి. తాజాగా 'రామాయణం' ప్రపంచవ్యాప్తంగా వెయ్యి కోట్ల వసూళ్లు సాధించి కొత్త బెంచ్‌మార్క్‌ను క్రియేట్ చేసింది.

మరోవైపు హీరో సూర్య, జీతూ మాధవన్ కలయికలో వచ్చిన యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ 'సీన్' కూడా బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది. జ్యోతిక, సూర్య తమ అగరం స్టూడియోస్, 2డీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై ఈ చిత్రాన్ని నిర్మించారు. 'రామాయణం', 'సీన్' చిత్రాలను తెలుగు రాష్ట్రాల్లో ఎస్వీసీ విడుదల చేసిన ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ రెండు సినిమాల విజయాల సందర్భంగా సక్సెస్ ప్రెస్‌మీట్ నిర్వహించారు.

ప్రెస్‌మీట్‌లో నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ..'రామాయణం' ప్రపంచవ్యాప్తంగా వెయ్యి కోట్ల కలెక్షన్స్ సాధించి ఒక ట్రెండ్ సెట్ చేసింది. ఇంత అద్భుతమైన విజయం అందుకోవడం, ఆ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేసినందుకు చాలా ఆనందంగా ఉంది. ప్రతి సక్సెస్ ఒక కొత్త ఎనర్జీని ఇస్తుంది. సక్సెస్ నుంచి మనం నేర్చుకోవాలి, అని పేర్కొన్నారు

రివ్యూ: ఇట్లు అర్జున.. థ్రిల్ పంచాడా!



ఎన్టీఆర్, రామ్‌చరణ్, అఖిల్ తదితర ప్రముఖ తారలు ప్రచార కార్యక్రమాల్లో భాగం కావడంతో విడుదలకు ముందే అందరి దృష్టినీ ఆకర్షించింది... 'ఇట్లు అర్జున'. అగ్ర కథానాయకుడు నాగార్జున సమర్పకుడు కాగా, దర్శకుడు వెంకీ కుడుముల నిర్మించారు. మరి ఆ ప్రచారానికి తగ్గట్టుగా సినిమా ఉందో లేదో తెలుసుకుందాం..

కథేంటంటే..

అర్జున్ (అనీష్) మాటలు రాని తెలివైన యువకుడు. చిన్నప్పట్నుంచీ దొంగతనాలకు పాల్పడుతుంటాడు. పోలీసుల రికార్డుల్లోకీ చేరతాడు. బాల్యం నుంచే తన ఇంటి పైనున్న కీర్తి (అనస్వర)ని ప్రేమిస్తుంటాడు. ఎప్పటికైనా ఆమెని దగ్గర్నుంచి చూసి.. కరచాలనం చేయాలనీ, తన మనసులోని ప్రేమని చెప్పాలని ఆశ. పద్ధతిగా పెరిగిన కీర్తికేమో ఇల్లే ప్రపంచం. స్వేచ్ఛగా, సంతోషంగా తనకు నచ్చినట్టుగా గడపాలని ఉంటుంది. కానీ, తల్లి పద్ధతి పేరుతో కట్టడి చేస్తుంటుంది. అయితే అనుకోకుండా తల్లి దిల్లీకి వెళ్లడంతో కీర్తి స్వేచ్ఛ లభిస్తుంది. కొత్త ఏడాది సంబరాల కోసం పబ్‌కి వెళుతుంది. అక్కడ తన బావ కిశోర్ (వెన్నెల కిశోర్) కంట పడకుండా ఇంటికొచ్చే క్రమంలో అర్జున్‌ని కలుస్తుంది. ఆ తర్వాత ఊహించని రీతిలో వెయ్యి కోట్ల రూపాయల హవాలా డబ్బుతో ముడిపడిన ఓ వ్యవహారంలో ఇరుక్కుంటారు. పెద్దన్న (ముఖేష్ రుషి) ముఠాకీ, పోలీస్ అధికారి ఇరానీ (ఎలాంగో కుమరవేల్)కి టార్గెట్‌గా మారతారు. అసలు ఆ డబ్బు వెనక కథేమిటి? వీళ్లే ఆ వ్యవహారంలో ఇరుక్కోవడానికి కారణమేమిటి? దాన్నుంచి ఎలా బయట పడ్డారు? అర్జున్ తన మనసులోని ప్రేమని కీర్తి ముందు వ్యక్తం చేశాడా? ఆమె తిరిగి ప్రేమించిందా లేదా? అనేది మిగతా కథ.



లాయర్‌గా కీర్తి సురేశ్.. సత్యవాన్ సావిత్రి ట్రైలర్ రిలీజ్..

కీర్తి సురేశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'సత్యవాన్ సావిత్రి' . ప్రవీణ్ ఎస్. విజయ్ దర్శకత్వంలో కామెడీ, కోర్టు డ్రామాగా రూపొందుతోంది. నవంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో కీర్తి లాయర్‌గా కనిపించారు. బలవంతంగా పెళ్లి చేసుకున్నప్పటికీ హత్య కేసులో చిక్కుకున్న భర్తను కాపాడేందుకు ఆమె ఏం చేశారనేది కథాంశం.

భయాన్ని పుట్టించే భూమి

పంటలు పండించే వ్యవసాయ భూమే... చీకటి పడగానే ఆ గ్రామంలోని ప్రజల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. మరి దానికి కారణమేంటో తెలియాలంటే 'కాలీ ఖేతీ' సినిమా చూడాల్సిందే. బాలీవుడ్ నటుడు జాకీ ష్రాఫ్, శరద్ కేల్కర్, నేహా సర్గామ్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ నెల 20న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా సినిమా ట్రైలర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. 'వెండితెరపై ఆవిష్కృతం కానున్న రహస్యం. కొన్ని భూములు పంటలనే కాదు.. భయాన్ని పుట్టిస్తాయి' అనే వ్యాఖ్యల్ని జోడించింది. ఒక గ్రామంలోని అతీంద్రియ శక్తుల ప్రపంచాన్ని పరిచయం చేస్తూ ప్రారంభమైందీ ట్రైలర్. చీకటి పడగానే భయానక వాతావరణాన్ని తలపిస్తూ, 'భయంగా ఉంది. కొంతమంది పొలంలో, కొంతమంది ఇంట్లో.. నల్ల నాలుక నల్లటి జీవులు' లాంటి సంభాషణలతో ఆసక్తిని రేకెత్తించింది. హారిస్ ఇంతియాజ్ ఖాన్ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని సనాఖాన్ నిర్మించారు.



Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775